teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 365 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 9 మే 2024 | పేజీలు : 08 | వెల 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## బీజేపీ అభ్యర్థి బండికి మద్దతుగా మోదీ బహిరంగ సభలో ప్రసంగం

**అనంతరం ఆరూరికి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న మోదీ**



తెలంగాణ బ్యూరో, మే 08 (తీన్మార్ న్యూస్): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం తెలంగాణలోని వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిమిత్తం ప్రధాని మోదీ మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ప్రధాని మోదీకి బీజేపీ నేతలు స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని మోదీ నేరుగా రాజ్‌భవన్‌కు వెళ్లి బస చేశారు. ఈ క్రమంలోనే ఆయన మాజీ ప్రధాని

మిగతా 2 లో



## మేఘాలయాలో నీట్ పరీక్ష వివాదం

**సెయింట్ మేరీ మజారెల్లో గర్ల్స్ స్కూల్‌లో గందరగోళం**

మరోసారి నిర్వహించాలంటూ విద్యార్థి సంఘాలు డిమాండ్

ఎన్టీపతో విషయం చర్చిస్తామని సిఎం కాన్రాడ్ సంగ్మా హామీ

తీన్మార్ వెబ్ డెస్క్, మే 08 (తీన్మార్ న్యూస్): దేశవ్యాప్తంగా వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ పరీక్ష మేఘాలయాలో వివాదాన్ని రేకెత్తిస్తుంది. పరీక్ష నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం బయటపడిందని, దీంతో పారదర్శకంగా మరోసారి పరీక్షను నిర్వహించాలంటూ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా ప్రధాన కేంద్రాల్లో మే 5న నీట్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇంగ్లిష్, హిందీ, తెలుగుతో పాటు మొత్తం 13 భాషల్లో పరీక్షను నిర్వహించారు. మేఘాలయా, జోవాయిలోని సెయింట్ మేరీ మజారెల్లో గర్ల్స్ హయ్యర్

మిగతా 2 లో



# భారీ వర్షం.. నష్టం..

## తెలంగాణ వ్యాప్తంగా రైతన్నల రోదన

### అకాల వర్షానికి చెల్లాచేదురైన పంటలు

### పలుచోట్ల పిడుగులకు కన్నుమూసిన అన్నదాతలు



**తీవ్ర ఎండల నుంచి భారీ వర్షం ఉపశమనాన్ని ఇచ్చింది కానీ.. రైతులకు మాత్రం తీవ్ర నష్టాన్ని కలిగించింది. తెలంగాణ వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు రైతన్నలు తీవ్రంగా నష్టపోయారు. పలుచోట్ల పిడుగులు పడి రైతులు కన్నుమూశారు.**

తెలంగాణ బ్యూరో, మే 08 (తీన్మార్ న్యూస్): పిడుగుపాటుకు ఇద్దరు కూలీలు, గాలి వానకు గోడకూలి మరో ఇద్దరు కార్మికులు మృతి చెందారు. సంగారెడ్డి జిల్లా జోగిపేటలో, మెదక్ జిల్లా మాసాయిపేటలోనూ మార్కెట్ యార్డులు, కల్లాల వద్ద ఆరబోసిన వరిధాన్యం భారీ వర్షానికి తడిచిపోయింది. పలుప్రాంతాల్లో ధాన్యం.. వర్షపునీటిలో కొట్టుకుపోయింది. వర్షానికి తడిచి, చెల్లాచెదురైన ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. సిద్ధిపేట, సంగారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులకు మామిడి తోటలు నేలకొరిగాయి. భారీవృక్షాలు సైతం విరిగిపడ్డాయి. గాలివానకి మెదక్ జిల్లా కౌడిపల్లి (మం) రాయిలపూర్ నిర్మాణంలో ఉన్న గోడ కూలి ఇద్దరు కార్మికులు మృతి చెందారు. అలాగే సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లిలో బావి వద్దకు వెళ్తుండగా పిడుగుపడి మల్లేశం(33) అనే రైతు, సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం ఎర్రారం గ్రామ శివారులో పిడుగుపడి మరో రైతు మృతి చెందారు.

## రైతు భరోసా స్కీమ్‌కి ఎలక్షన్ కమిషన్ బ్రేక్

పథకంపై సాయంత్రానికి రిపోర్టు అందజేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఆదేశాలు

ఎన్నికలు ముగిసాకే నిధులు జమ చేయాలని ఆదేశాలు






### రాష్ట్రంలో మందుబాబులకు కొత్త కష్టాలు

ఒక్కో బీర్ కు రూ.200 నుండి 300 ల అధిక వసూళ్లు

ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న అమ్మకందారులు

ధరల నియంత్రణపై చర్యలు తీసుకోవాలంటూ కోరుతున్న మందుబాబులు

.. వివరాలు 2లో

## మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించిన జస్టిస్ పీసీ ఘోష్ బృందం

కమిషన్ సభ్యులకు స్వాగతం పలికిన కలెక్టర్, ఎస్పీలు

దెబ్బతిన్న పరిస్థితులు, కుంగుబాటుపై అధికారుల వివరాలు సేకరణ

మేడిగడ్డపై కీలక సూచనలు చేసిన ఎన్‌డీఎస్‌పీ



తెలంగాణ బ్యూరో, మే 08 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టుపై న్యాయ విచారణలో భాగంగా జ్యుడిషియల్ కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించారు. హైదరాబాదు నుంచి మహాదేవపూర్ మండలం అంబట్ పల్లి పంచాయతీ పరిధిలోని మేడిగడ్డ బ్యారేజీకి చేరుకున్న కమిషన్ సభ్యులకు కలెక్టర్ భవిశ్ మిశ్రా, ఎస్పీ కిరణ్ ఖరే

మిగతా 2 లో



## కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపితే ప్రజలు మోసపోయారు

స్కూటీలు లేవు గాని కాంగ్రెసోళ్ల లూటీ మొదలైయ్యాయని ఆరోపణలు

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

**కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపితే మన ప్రజలు మోసపోయారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. చేతకాని ఎన్నో హామీలు ఇచ్చారని మహిళలకు రూ.2500, పెద్ద మనుషులకు రూ. 4 వేలు, తులం బంగారం, స్కూటీలు అంటే ప్రజలు నమ్మారని అన్నారు. కాంగ్రెస్ నేతలు సహా ఇక్కడి ఎమ్మెల్యే ఆరు గ్యారంటీల్లో తాము ఐదు గ్యారంటీలు అమలు చేశామని అంటున్నాడని రైతుభరోసా, రుణమాఫీ, రూ. 2500, స్కూటీలు, తులం బంగారం వచ్చినయా.. అని కేటీఆర్ ప్రశ్నించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని కల్వకుర్తి రోడ్ షో లో పాల్గొని కేటీఆర్ ప్రసంగించారు.**

నాగర్ కర్నూల్, మే 08 (తీన్మార్ న్యూస్): స్కూటీలు లేవు గాని కాంగ్రెసోళ్ల లూటీ మాత్రం మొదలైంది. సిగ్గు లేకుండా ఐదు గ్యారంటీలు అమలు చేసిన అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. లంకెబిందెల ఉంటాయనుకొని వచ్చినా అని అంటున్నాడు. దొంగలు కదా లంకెబిందెల కోసం వెతికేది. రేవంత్ రెడ్డివి అన్ని రోత మాటలే. ఆయన మాటలు వింటుంటే ఈయన మన ముఖ్యమంత్రా అని

మిగతా 2 లో



### నయా నాటకాలకు తెర లేపుతున్న కేసీఆర్

సిద్దిపేటలో వందల మంది జీవితాలను ఆగం చేశారని ఆరోపణలు

కేసీఆర్‌పై బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు వాఖ్యలు

.. వివరాలు 2లో

## మోడీ, కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ నేత

ఓట్ల కోసం మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆరోపణలు

ఓట్ల కోసమే బీజేపీ ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేయాలని ప్రయత్నిస్తోంది : మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్, మే 08 (తీన్మార్ న్యూస్): ప్రధాని మోడీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు తెలంగాణ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో ఆయన పాల్గొని

మిగతా 2 లో

## ఇందిరమ్మ ఇల్లుపై మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రకటన

రెషన్ కార్డ్ ఇచ్చిన వెంటనే ఇల్లులు మంజూరు చేస్తాం

జర ఓపిక పట్టండంటూ ప్రజలకు విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో, మే 08 (తీన్మార్ న్యూస్): రెషన్ కార్డ్ ఇచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లుకు జర ఓపిక పట్టండని అయిన విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం 10 ఏళ్లుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. మంథనిలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో శ్రీధర్ బాబు మాట్లాడుతూ

మిగతా 2 లో

## బీజేపీ ప్రభుత్వంపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

అయోధ్యలో మోదీ రాముడి గుడి కడితే.. కేసీఆర్ యాదాద్రి నిర్మించారు

బీజేపీ లాగా ఏనాడూ ఆలయాన్ని రాజకీయంగా వాడుకోలేదు:కేటీఆర్

12

# మేఘాలయాలో నీట్ పరీక్ష వివాదం

### మొదటి పేజీ తరువాయి

సెకండరీ స్కూల్‌లోని పరీక్షా కేంద్రంలో ప్రశ్నపత్రం విషయంలో గందరగోళం నెలకొంది. ఆ పరీక్ష కేంద్రంలో దాదాపు 400 మంది విద్యార్థులు నీట్‌కు హాజరయ్యారు. అయితే స్టూడెంట్స్ అందరికి ఒకే ప్రశ్న పత్రం కాకుండా MNO, QRST అని లేబుల్ ఉన్న రెండు సెట్ల ప్రశ్న పత్రాలను ఇచ్చారు. దీంతో ఇన్విజిలేటర్లు, విద్యార్థుల మధ్య గందరగోళ పరిస్థితి ఏర్పడి చాలా సమయం వృథా అయ్యిందని, ఈ నేపథ్యంలో నీట్ పరీక్షను మరోసారి నిర్వహించాలంటూ స్టూడెంట్ యూనియన్ ఆందోళనలు చేపట్టాయి. ఈ క్రమంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA)తో ఈ విషయం గురించి చర్చిస్తామని మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా హామీ ఇచ్చారు.

# రాష్ట్రంలో మందుబాబులకు కొత్త కష్టాలు

### మొదటి పేజీ తరువాయి

తెలంగాణ బ్యూరో, మే 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో మందుబాబులకు కొత్త కష్టాలు వచ్చాయి. తెలంగాణలోని ఏ మూలకు వెళ్లిన అసలు లైట్ బీర్లు దొరకడం లేదు. దీంతో మందుబాబు అష్ట కష్టాలు పడుతున్నారు. కెసిఆర్ పాలనలో మందుబాబులకు న్యాయం జరిగేదని కానీ రేవంత్ రెడ్డి పాలనలో న్యాయం దేవుడికి ఎరుక అసలు లైట్ బీర్లే దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లైట్ బీర్లు లేకపోతే చచ్చిపోతామంటూ కొంతమంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాళేశ్వరం నీళ్లు రేవంత్ రెడ్డి వాడుకోకపోవడంతో అన్ని బోర్లు ఎండిపోయాయి. ప్రాజెక్టులు నెర్రలు బారాయి. ఈ తరుణంలో బీర్ల ఫ్యాక్టరీలలో కూడా బోర్లు ఎండిపోయాయి అంట. అసలు బీర్లు ఉత్పత్తి చేద్దామంటే నీళ్లు కూడా ఉండటం లేదట. ఈ తరుణంలోనే లైట్ బీర్లకు కొరత వచ్చిందని తెలుస్తోంది. అయితే మహబూబాబాద్ లో వైన్స్ షాప్ ల ముందు బీర్ల కోసం క్యూ లైన్లు షాపు తీయముందుకే భారులు తీరుతున్నారు మందుబాబులు. బీర్ల ప్రొడక్షన్ లేకపోవడం వల్లనే బీర్లు రావటం లేదంటున్న షాపు యజమానులు. అటు పల్లెటూర్లలో, పట్టణాలల్లో ఒక్కో బీరు ధర 200 నుండి 300ల పైనే డబ్బులు వసూల్ చేస్తున్నారు. అడిగేవాడు లేక ఇష్టరాజ్యాంగ బీర్ల అమ్మకాలు జరుగుతున్నాయి. బీర్ల ధరల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# నయా నాటకాలకు తెర లేపుతున్న కేసీఆర్ అంటూ విమర్శలు

తెలంగాణ బ్యూరో, మే 08 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ నయా నాటకాలకు తెర లేపుతున్నారని బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ రఘు నందన్ రావు దుబ్బాకలో ఓడిపోతే కేసీఆర్ కామారెడ్డిలో ఓడిపోలేదా అని అన్నారు. పోలీసులతో డబ్బులు పంచి గెలిచినందుకు కేసీఆర్‌కు సిగ్గు ఉండాలంటూ వ్యాఖ్యలు చేశారు. వెంకట్ రాంరెడ్డి ఎన్ని కట్టలు కట్టించినందుకు మెదక్ సీటు ఇచ్చావ్ కేసీఆర్ అని నిలదీశారు. కేసీఆర్ డబ్బులు ఇచ్చి గెలిచారని రాధ కిషన్ రావు చెప్పలేదా అని ప్రశ్నించారు. దుబ్బాక బై ఎన్నికల్లో నిన్ను, నీ అల్లుడ్ని కొట్టలేదా కేసీఆర్ అంటూ నిలదీశారు. సిద్దిపేట జిల్లాలలో వంద మంది తనలాంటి జీవితాలను కేసీఆర్ ఆగం చేశారని మండిపడ్డారు. మెదక్‌తో కేసీఆర్‌కు పేగు బంధం ఉన్నదని సెంటిమెంట్ పండిస్తున్నారన్నారు. కేసీఆర్‌కు తెలంగాణ పౌరుషం ఉంటే డబ్బులు పంచలేదని వేంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. టీఆర్ఎస్‌లో పనిచేసిన నాయకులకు కేసీఆర్ ఎందుకు టికెట్ ఇవ్వలేదని అడిగారు. కేసీఆర్ కామారెడ్డిలో, కూతురు నిజామాబాద్‌లో చెల్లలేదని కొడుకు ఎంపీగా పోటీకి ముందుకు రాలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్, హరీష్ రావుకు వెంకట్ రాంరెడ్డి బినామీ కాదని చెప్పాలని డిమాండ్ చేవఅరు. కేసీఆర్‌కు వెంకట్ రాంరెడ్డి ముద్దు అయితే శ్రీకాంత్ చారి తల్లికి ఎందుకు సీటు ఇవ్వలేదన్నారు. రఘునందన్ రావు మెదక్ ఎంపీగా గెలవడం ఖాయం మిమ్మల్ని శ్రీ కృష్ణ జన్మస్థలంకు పంపడం ఖాయం అని రఘునందన్ రావు స్పష్టం చేశారు.

# మోడీ, కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ నేత

### మొదటి పేజీ తరువాయి

మాట్లాడారు. నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని అయితే దేశంలో ఎన్నికలే జరగవని, ఓట్ల కోసం ఆయన మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆరోపించారు.

దేశం మొత్తం బీజేపీ నాయకుల ఆధీనంలోకి వెళ్తుందని చెప్పుకొచ్చారు. ప్రధాని మోడీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని కోమటిరెడ్డి విమర్శించారు. ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఓట్ల కోసమే బీజేపీ ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేయాలని ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రధాని మోడీ సంపన్నులకే కొమ్ము కాస్తున్నారని విమర్శించారు.

మరోవైపు, కేసీఆర్‌పైనా విమర్శలు గుప్పించారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. కేసీఆర్ చెప్పినన్ని అబద్ధాలు ప్రపంచంలో ఏ నేత కూడా చెప్పలేదని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వస్తే దళితుడిని సీఎం చేస్తానని కేసీఆర్ లక్షసార్లు చెప్పారని గుర్తు చేశారు. కేసీఆర్ అబద్ధాలు రామాయణం కంటే పెద్దగా ఉన్నాయని కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు. డిపాజిట్‌ల కోసమేకేసీఆర్ బస్సు యాత్ర చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తెలంగాణ పరువు తీస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ వచ్చాక సోనియా గాంధీ కాళ్లను కేసీఆర్ మొక్కారని కోమటిరెడ్డి తెలిపారు. అప్పటి టీఆర్ఎస్ (బీఆర్ఎస్) ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తామని మోసగించారని కేసీఆర్‌పై మండిపడ్డారు. ఇక, కేసీఆర్ మాట్లాడే భాషకు ఎన్నికల కమిషన్ రెండు రోజులు కాదు శాశ్వతంగా ఆంక్షలు విధించాలన్నారు మంత్రి కోమటిరెడ్డి.

జూన్ 5న 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తారని స్పష్టం చేశారు. ఆ పార్టీ నుంచి నామినేషన్ వేసిన ఆరుగురు ఎంపీ అభ్యర్థులు కూడా తమ పార్టీలోకి వస్తామని తనను సంప్రదించారని సంచలన వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్ తర్వాత తెలంగాణలో 154 అసెంబ్లీ సీట్లు అవుతాయని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. ఆ 154 సీట్లలో 125 సీట్లు కాంగ్రెస్ గెలుస్తుందని చెప్పుకొచ్చారు.

# ఇందిరమ్మ ఇల్లుపై మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రకటన

### మొదటి పేజీ తరువాయి




పార్లమెంట్ అభ్యర్థి వంశీకృష్ణను గెలిపించాలని ,వంశీ ఒక యువకుడు, చదువుకున్న వ్యక్తి అని అన్నారు. పదిమందికి మంచి జరుగుతుందా అని చూసినోడే ప్రజా నాయకుడని, కుల బలం, మతబలంతో ఈరోజు తాము రాజకీయాల్లో ఉండాలని రాలేదని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన మూరత్వాన్ని వెలికి తీసే ప్రయత్నం చేస్తాస్తున్నామని,న్యాయంగా పోయే ఎవరిని కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇబ్బంది పెట్టదని తెలిపారు. మరో నాలుగున్నర ఏళ్ళ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంటదని అన్నారు. మీరు కాంగ్రెస్ పార్టీకి కాకుండా వేరే ఒక పార్టీకి ఓటు వేస్తే వృధాగానే పోతుందని, అభివృద్ధి జరగాలంటే యువకుడైన మన వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలి విజ్ఞప్తి చేశారు మంత్రి శ్రీధర్ బాబు.

# బీజేపీ అభ్యర్థి బండికి మద్దతుగా మోదీ బహిరంగ సభలో ప్రసంగం

### మొదటి పేజీ తరువాయి

పీవీ నర్సింహారావు కుటుంబ సభ్యులతో పాటు, పలువురు ప్రముఖులతో భేటీ అయ్యారు. బుధవారం ఉదయం ప్రధాని మోదీ బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి హెలికాప్టర్‌లో వేములవాడ బయలుదేరి వెళ్లారు. వేములవాడ చేరుకున్న ప్రధాని మోదీ, అక్కడి రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రాజన్న ఆలయంలో కోడె మొక్కులు చెల్లించుకన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రధాని మోదీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. వేములవాడ రాజన్నను దర్శించుకునే సమయంలో ఆలయ పరిసరాల్లో ఉన్న భక్తులకు ప్రధాని మోదీ అభివాదం చేశారు. ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో వేములవాడలో భారీగా భద్రత ఏర్పాట్లు చేశారు. ఎస్పీజీ సిబ్బంది ఆలయ పరిసరాలను వారి ఆధీనంలోకి తీసుకున్నారు. ఆలయ చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచారు. ఇక, వేములవాడ రాజన్నను దర్శించుకున్న తర్వాత ప్రధాని మోదీ వేములవాడలో నిర్వహిస్తున్న బీజేపీ జనసభకు బయలుదేరి వెళ్లారు. కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కు మద్దతుగా మోదీ బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. ఆ తర్వాత ప్రధాని మోదీ వరంగల్ చేరుకుని అక్కడ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్‌కు మద్దతు ఎన్నికల ప్రచారంలో పాల్గొంన్నారు

# రైతు భరోసా స్కీమ్‌కి ఎలక్షన్ కమిషన్ బ్రేక్

హైదరాబాద్, మే 08 (తీన్మార్ న్యూస్): రైతు భరోసా స్కీమ్ కింద రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న పెట్టుబడి సాయం పంపిణీకి ఎలక్షన్ కమిషన్ (ఈసీ) బ్రేక్ వేసింది. రాష్ట్రంలో ఈ నెల 13న లోక్ సభ ఎన్నికలు ఉన్నందున, అవి ముగిసిన తర్వాతే రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయాలని ఆదేశించింది. రైతు భరోసా నిధుల పంపిణీపై సీఎం రేవంత్‌రెడ్డి కామెంట్లు చేస్తున్నారని ఎన్.వేణుకుమార్ అనే వ్యక్తి నుంచి అందిన ఫిర్యాదు మేరకు ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని తెలిపింది. లోక్‌సభ ఎన్నికలు పూర్తయ్యేంత వరకు రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయవద్దని, పోలింగ్ ముగిసిన తర్వాతే నిధులు పంపిణీ చేయాలని ఈసీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసి, పథకం అమలుపై సాయంత్రానికల్లా రిపోర్టు అందజేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిని ఆదేశించింది. రైతు భరోసా పథకాన్ని ఆన్ గోయింగ్ స్కీమ్‌గా భావించి నిధుల పంపిణీకి అనుమతి ఇచ్చాం. అయితే సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల పలు బహిరంగ సభల్లో మే 9 కల్లా రైతు భరోసా నిధులు పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఇలా బహిరంగంగా చెప్పడం కోడ్ ఉల్లంఘనే అవుతుంది. పోయినేడాది అసెంబ్లీ ఎన్నికల




సమయంలో కూడా అప్పటి ప్రభుత్వానికి రైతుబంధు పంపిణీకి అనుమతి ఇచ్చాం. కానీ అప్పటి మంత్రి హరీశ్ పలు సభల్లో దీని గురించి ప్రస్తావించడంతో ఆ తర్వాత అనుమతిని ఉపసంహరించాం. సాధారణంగా యాసంగి సీజన్ రైతుబంధు నవంబర్ జనవరి మధ్య ఉంటుంది. నిర్దిష్టమైన తేదీలను నిర్దేశించుకోకపోయినా రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు అనుమతి ఇచ్చాం. కానీ సీఎం రేవంత్ ఇటీవల చేసిన కామెంట్లు కోడ్ ఉల్లంఘన కిందకు రావడంతో పాటు కంప్లయింట్‌కూడా అందడంతో ఆంక్షలు విధించక తప్పడం లేదు’ అని ఉత్తర్వుల్లో ఈసీ పేర్కొంది. కాగా, ఈ నెల 6న ఈసీకి వేణుకుమార్ నుంచి కంప్లయింట్‌అందింది. యాసంగి సీజన్ రైతు భరోసా పంపిణీకి ప్రభుత్వం నిధులు సిద్ధం చేసుకున్న తర్వాత ఈసీ బ్రేకులు వేసింది. ఈ నెల 6న నాలుగు ఎకరాల నుంచి 8 ఎకరాల వరకు విస్తీర్ణం ఉన్న రైతులకు పెట్టుబడి సాయం జమ అయింది. మంగళ, బుధవారాల్లో మొత్తం పంపిణీ పూర్తి కావాల్సి ఉంది. కానీ ఈలోపే ఈసీ ఆంక్షలు విధించింది. అయితే ఇప్పటికే 97 శాతం మంది రైతులకు రైతు భరోసా అందింది. రాష్ట్రంలో యాసంగి సీజన్‌లో రైతు భరోసా అందించాల్సిన రైతుల సంఖ్య 68.99 లక్షలు. వీళ్లకు 1.52 కోట్ల ఎకరాలకు గాను రూ.7,625 కోట్లు విడుదల చేయాల్సి ఉంది. ఇప్పటివరకు 8 ఎకరాల వరకున్న దాదాపు 66 లక్షల మంది రైతులకు రూ. 6,319 కోట్ల నిధులు అందాయి. మిగిలిన రైతులకు ఇంకా రూ.1,200 కోట్ల నిధులు జమ కావాల్సి ఉంది. వీళ్లందరికీ ఈ నెల 13 తర్వాత జమ చేయనున్నారు.

# కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపితే ప్రజలు మోసపోయారు

### మొదటి పేజీ తరువాయి



బాధనిపిస్తోంది. మెడల పేగులు వేసుకుంటా, జేబుల కత్తెర పెట్టుకుంటా అని అంటాడు. సీఎం చేసే పనులా అవి? కాంగ్రెస్ కు ఓటు వేస్తే మేము ఏ హామీలు అమలు చేయకున్నా సరే ప్రజలు మాకే ఓటు వేశారని రేవంత్ రెడ్డి అంటాడు. హామీలు అమలు చేయకపోయినా ఓటు వేస్తే కచ్చితంగా ఇచ్చిన హామీలను ఎగ్గొడతాడు. చోటా భాయ్ కాంగ్రెస్, బడే భాయ్ బీజేపీతో మనకు పోటీ.

**కేసీఆర్ యాదాద్రి కట్టలేదా?**

నమో అంటే నరేంద్రమోడీ కాదు. నమ్మించి మోసం చేసే వ్యక్తి. రైతుల ఆదాయం డబుల్, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు, ఐదు ట్రిలియన్ డాలర్లు, బుల్లెట్ ట్రైన్ అన్నాడు. ఒక్కటైనా అయ్యిందా? పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇయ్యలే. కృష్ణా నీళ్ల వాటా తేల్చలేదు. ఒక్క పని చేయకుండానే ఓటు వేయమంటారు. ఎందుకంటే గుడి కట్టినం అంటారు. గుడి కట్టుడు ఒక్కటే ఓటు వేసేందుకు కారణమైతే కేసీఆర్ కట్టలేదా యాదాద్రి. దేవున్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నామా? కేసీఆర్ గారు కాళేశ్వరం లాంటి ఆధునిక దేవాలయం కట్టిండు. రిజర్వాయర్లు, చెరువులను పూర్తి చేసిండు. వాటికి కూడా దేవుళ్ల పేర్లు పెట్టిండు. బీజేపోళ్లు రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్ర కూడా చేస్తున్నారు. అబ్ కీ బార్ 400 అంటున్నారు బీజేపోళ్లు. మరి ఆయన మళ్లీ గెలిస్తే పెట్రోల్, డీజిల్ ను రూ.400 చేస్తడు. సిలిండర్ 1200 లు చేసిన సరే ప్రజలు నాకే ఓటు వేస్తరని ధరలు మరింత పెంచుతాడు. మోదీ ప్రధాని అయినప్పటికి ఇప్పటికీ క్రూడ్ ఆయిల్ ధర 16 డాలర్లు తగ్గింది. మరి క్రూడ్ ఆయిల్ ధర తగ్గిన తర్వాత కూడా పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు పెరిగినయ్? ప్రజల ముక్కు పిండి రాష్ట్రాలకు వాటా దక్కకుండా సెస్ వేసి రూ. 30 లక్షల కోట్లు వసూలు చేసిండు. 34 శాతం పన్ను అదనంగా వేసి మన దగ్గర నుంచి 30 లక్షల కోట్లు వసూలు చేసిండు. ఏం చేసినవయ్యా ఆ పైసలు అంటే జాతీయ రహదారులు కట్టినా అంటాడు. మరి టోల్ ఎందుకు వసూల్ చేసివంటే చెప్పడు. రూ. 30 లక్షల కోట్ల నుంచి అదానీ, అంబానీ లాంటి పారిశ్రామిక వేత్తలకు రూ.పద్నాలున్నర లక్షల కోట్లు రుణమాఫీ చేసిండు. పేదలను కొట్టిండు. పెద్దలకు పెట్టిండు. కాకులను కొట్టిండు గద్దలకు పెట్టిండు. సరిగ్గా ఐదు నెలల కింద జైపాల్ యాదవ్ అన్నను గెలిపించాలని కోరాం. కానీ మీకు ఏం కోపం వచ్చిందో గెలిపియలే. మా ఎమ్మెల్యే ఓడిపోతాడు కానీ కేసీఆరే సీఎం అవుతారని భావించారు కదా? కల్వకుర్తిలో గతంలో పార్టీ తరఫున ఏమైనా తప్పులు జరిగి ఉంటే మనసులో నుంచి వాటిని తీసేయండి. కరెంట్ కష్టాలు, మోటార్లు కాలే సమస్య మొదలైందా? మార్పు బాగుందా?

**ఉపాయం చెప్పిన కేటీఆర్**

కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండే అనుకునేటోళ్లకు మంచి ఉపాయం చెబుతా. 10-12 సీట్లు ఇస్తే మళ్లీ కేసీఆర్ గారు రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారు. గుంపు మేస్త్రి ఇంటికి పోతాడు. ప్రభుత్వాన్ని నడుపుడంటే పాన్ డబ్బా నడిపినట్లు కాదు రేవంత్ రెడ్డి. పరిపాలన అంటే మాటలు చెప్పినంత సులభం కాదు. ఒక్కసారి మనం మోసపోతే మన తప్పు. రెండోసారి కూడా మోసపోతే అది మన తప్పే అవుతుంది. అధికారిగా అద్భుతాలు సృష్టించిన మొనగాడు మన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు. ఇలాంటి చదువుకున్న వ్యక్తి పార్లమెంట్ లో ఉంటే మన గౌరవం పెరుగుతుంది. ఎనిమిదేళ్లు సర్వీసు ఉన్నప్పటికీ ప్రజా సేవ కోసం బీఆర్ఎస్ ను ఎంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఎన్నో పదవుల ఇస్తామని ఆశ చూపిన సరే ఆయన బీఆర్ఎస్ లో చేరిండు. కనుక ఓటు వేసే ముందు తప్పకుండా ఆలోచించాలె ఓటు వేయాలె అని కేటీఆర్ మాట్లాడారు.

## బీజేపీ ప్రభుత్వంపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

మహబూబ్‌నగర్, మే 08 (తీన్మార్ న్యూస్): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం మహబూబ్‌నగర్‌లోని కల్వకుర్తిలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు 12 ఎంపీ సీట్లు ఇస్తే గుంపు మేస్త్రీ ఇంటికి వెళ్లడం ఖాయమని కీలక వ్యాఖ్యలు చేశారు. నమో అంటే నమ్మించి మోసం చేయడమే అని అన్నారు. పేదల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తానని చెప్పి మోడీ మోసం చేశారని విమర్శించారు. కృష్ణా జలాల్లో పదేళ్లుగా తెలంగాణ వాటాను మోడీ తేల్చకుండా కాలయాపన చేశారని మండిపడ్డారు. పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా అడిగితే ఇవ్వలేదని విమర్శించారు. ఏం అడిగినా అయోధ్యలో రాముడి గుడి కట్టామని మోడీ చెబుతున్నారు. కేసీఆర్ అద్భుతంగా యాదాద్రి ఆలయం నిర్మించలేదా.. అని ప్రశ్నించారు. ఎంతో గొప్పగా నిర్మించినా ఏనాడూ యాదాద్రి ఆలయాన్ని తాము రాజకీయంగా వాడుకోలేదని అన్నారు. కేంద్రంలో బీజేపీ మళ్లీ గెలిస్తే పెట్రోల్ రేటు రూ.400 దాటడం ఖాయమని జోస్యం చెప్పారు. క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గలేదని అన్నారు. క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతుంటే దేశంలో మోడీ సుంకాలు పెంచారని గుర్తుచేశారు. పెట్రోల్, డీజిల్ ధరలు నిత్యావసరాల ధరలు పెరిగాయని అన్నారు. మోడీ, అదానీ వంటి వారికి రూ.40 వేల కోట్ల రుణాల మాఫీ చేశారని తెలిపారు.

# బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి

## ఈ మేరకు ప్రకటన విడుదల చేసిన పార్టీ



తెలంగాణ బ్యూరో, మే 08 (తీన్మార్ న్యూస్): బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించింది. వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పేరును ఖరారు చేసింది. ఈ మేరకు పార్టీ ప్రకటన విడుదల చేసింది. కాంగ్రెస్ నుంచి జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్న పోటీ చేస్తున్నారు. బీఆర్ఎస్ ఏనుగల రాకేష్ రెడి బరిలో నిలుస్తున్నారు. తీన్మార్ మల్లన్న ఇప్పటికే నామినేషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ప్రచారంపై దృష్టి పెట్టారు. పట్టభద్రల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ మే 2న ప్రారంభమైంది. నామినేషన్లు దాఖలు చేయడానికి మే 9 చివరి తేదీగా ఉంది. మే 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడవు ఉంది. మే 27 పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 5 ఫలితాలు ప్రకటించనున్నారు. ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపును ప్రాధాన్యత క్రమంలో లెక్కిస్తారు. పోలైన ఓట్లలో 50 శాతం కంటే ఎక్కువ మొదటి ప్రాధాన్యత వచ్చిన అభ్యర్థి గెలిచినట్లుగా ప్రకటిస్తారు. పోలైన ఓట్లలో 50 శాతం కంటే ఎక్కువ రాకుంటే రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల స్థానానికి 2021 మార్చిలో ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి తీన్మార్ మల్లన్నపై విజయం సాధించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు.

# అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం భరోసా

**తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేస్తామని హామీ**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**



హైదరాబాద్, మే 08 (తీన్మార్ న్యూస్): అకాల వర్షం కారణంగా తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దనున్న ధాన్యం తడిసిముద్దైంది. దీంతో కొనుగోలుపై రైతుల్లో అనుమానం వ్యక్తం చేశారు. తాజాగా రాష్ట్ర రైతులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా కల్పించారు. ఒక్క గింజ కూడా వదలకుండా తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఎఫ్‌సీఐ ధర తగ్గిస్తే.. తగ్గిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయాన్ని అత్యవసరంగా పరిగణిస్తామని తెలిపారు. మానవతా దృక్పదంతో ప్రభుత్వం ముందుకు వచ్చిందని వెల్లడించారు. నారాయణపూర్ ప్రాజెక్ట్ నుంచి రాష్ట్రానికి 2.25 టీఎంసీలు వస్తాయని చెప్పారు. తాగునీటి కోసం నీరు ఇచ్చేందుకు కర్ణాటక ఒప్పుకుంది. నేను, సీఎం ఇద్దరం కర్ణాటక ప్రభుత్వాన్ని కోరిన వెంటనే అంగీకరించిందని అన్నారు.

# మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించిన జస్టిస్ పీసీ ఘోష్ బృందం

### మొదటి పేజీ తరువాయి

స్వాగతం పలికారు. జస్టిస్ ఘోష్ కు పోలీస్ వందనం సమర్పించారు. అనంతరం కమిషన్ కు సంబంధించిన అధికారులు, నిపుణుల బృందం సభ్యులు మేడిగడ్డ బ్యారేజీ పరిశీలించారు. మేడిగడ్డ బ్యారేజీపై ఏడో బ్లాకులో వంతెనపై కాలి నడకన వెళ్లి అణువణువు పరిశీలించారు. ఏడో బ్లాక్ లో 20వ పియర్ కుంగి, దెబ్బతిన్న ప్రాంతాన్ని చూసి వివరాలు సేకరించారు. బ్యారేజీ దిగువకు వెళ్లి పియర్ కింది భాగంలో వచ్చిన పగుళ్లను పరీక్షించారు. మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతిన్న పరిస్థితులు, పియర్ కుంగుబాటుపై అధికారుల ద్వారా వివరాలు సేకరించారు. మేడిగడ్డ అతిథిగృహానికి చేరుకొని సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులను విచారించారు.

**కీలక సూచనలు చేసిన ఎన్‌డీఎస్‌పీ**

మేడిగడ్డ ఆనకట్ట కుంగుబాటు సహా అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకి వర్షాకాలంలోగా తీసుకోవాల్సిన చర్యలను చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపింది. ఇప్పటివరకు చేసిన పరిశీలన, అధ్యయనాలు ఇంజనీర్లతో మాట్లాడిన అంశాల ఆధారంగా తాత్కాలికంగా చేపట్టాల్సిన మరమ్మత్తులపై రాష్ట్ర నీటిపారుదలశాఖకు ఎన్డిఎస్ఏ మధ్యంతర నివేదికఇచ్చింది. మేడిగడ్డని 2019 జూన్ లో ప్రారంభించి నీరు నిల్వచేసిన తర్వాత వర్షాకాలం ముగిశాక ఆనకట్ట దిగువన సీసీబ్లాక్స్, ఆప్రాన్ దెబ్బతిన్నట్లు పేర్కొంది. నీటిని దిగువకు వదిలి మరమ్మత్తులు చేయాల్సి ఉన్నా అలా చేయకుండా జలాశయాన్ని వినియోగించినట్లు తెలిపింది. మేడిగడ్డ బ్యారేజ్ ఏడోబ్లాక్‌లో 11 నుంచి 22 నంబర్లవరకు పియర్స్ ఉంటే 16 నుంచి 21వ పియర్స్‌లో కదలిక ఉందని ర్యాఫ్ట్ సహా పియర్స్ ఎగువభాగంతోపాటు దిగువన కదలిక ఉందని కమిటీ తెలిపింది. 20వ నంబర్ పియర్ 1.2 మీటర్ల కంటె ఎక్కువగా కుంగిందని అందులో భారీగా పగుళ్లు ఏర్పడినట్లు పేర్కొంది. గైడ్‌రెయిల్ సహా రేడియల్ గేట్లు దెబ్బతిన్నాయని ఇతర పియర్స్‌లోనూ పగుళ్లు ఏర్పడినట్లు వివరించింది. వాటితోపాటు ఇతర భాగాలైన గ్యాంట్రీ గిర్డర్, గ్యాంట్రీరెయిల్ అలైన్‌మెంట్ సహా ఆనకట్ట దిగువన ఉన్న సీబీ బ్లాక్స్, లాంచింగ్ ఆప్రాన్ దెబ్బతిన్నట్లు పేర్కొంది. అందులో కొన్నికొట్టుకుపోగా మరికొన్ని కదిలాయని ఫ్లింత్‌స్లాబ్, వియరింగ్ కోట్ దెబ్బతిన్నట్లు నివేదికలో పేర్కొంది.

ఏడోబ్లాక్‌లోని 8 గేట్ల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని ఆ బ్లాక్‌లోని పియర్స్, రాఫ్ట్ బాగాకుంగడంతో ఆ పరిస్థితి వచ్చిందని వివరించింది. 20వ పియర్ సహా రాఫ్ట్‌లో కదలికతో సీకెంట్ పైల్‌కటాఫ్, కాంక్రీట్ ఫ్లింత్ స్లాబ్ మధ్య ఉన్న ఖాళీని స్పష్టంచేసిందన్న కమిటీ పియర్స్ దిగువన ఫ్లింత్‌స్లాబ్, సీకెంట్ పైల్ దెబ్బతిన్నట్లు తెలిపింది. పియర్స్‌ముందు ఇసుక పైపింగ్ రంధ్రాలున్నట్లు సీకెంట్ పైల్, పైల్‌రాఫ్ట్ జాయింట్‌సిస్టం, రాఫ్ట్ దిగువన, తదితరాలకు సంబంధించి మరింత లోతుగా విచారణ చేయాల్సిన అవసరం ఉందని నిపుణుల అభిప్రాయపడింది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## ఎన్నికలకు అంత కాస్టీనా.....

లోక్‌సభకు ఏడు దశలలో జరుగుతున్న ఎన్నికలలో దాదాపు 49.70 కోట్ల మంది స్త్రీ, 47.10 కోట్ల మంది పురుషులతో కలిపి మొత్తం 96.80 (దాదాపు ప్రపంచ జనాభాలో పది శాతం, 27 ఐరోపా సభ్యదేశాల ఉమ్మడి జనాభా కన్నా అధికం)ఓటర్లు పాల్గొననుండడం ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల వేడుక అనవచ్చు. 140 కోట్ల దేశ జనాభాలో దాదాపు 69% ఓటర్లున్నారు. 44 రోజుల పాటు ఏడు దశలలో కొనసాగే ఈ ఎన్నికలలో మొదటి దశలో 102 నియోజకవర్గాలలో ఏప్రిల్ 19న ప్రారంభమై వరుసగా ఏప్రిల్ 26న 89 నియోజకవర్గాలలో, మే 7న 94 నియోజకవర్గాలలో, 13న 96 నియోజకవర్గాలలో, 20న 49 నియోజకవర్గాలలో, 25న 57, జూన్ 1న 57 నియోజకవర్గాలలో ఏడవ దశతో ముగుస్తాయి.దేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే 543 మంది లోక్‌సభ సభ్యుల కోసం ఎన్నికలు నిర్వహించడం అత్యధిక ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. 2019లో అర్హులైన ఓటర్లు 91.20 కోట్లు కాగా, 2024లో అది 96.80 కోట్లకు చేరింది. అర్హత కలిగిన ఓటర్ల సంఖ్య పెరుగుదల, కాలానుగుణంగా సాంప్రదాయ ప్రచార పద్ధతులతో పాటు సామాజిక మాధ్యమాలను ఆశ్రయించడం ఎన్నికల నిర్వహణ ఖర్చుల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా పేర్కొనవచ్చు. అధికారులు, సాయుధ సిబ్బందిని మోహరించడం నుండి పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయడం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు కొనుగోలు చేయడం, ఇండెలిబుల్ ఇంక్ వంటి ఇతర అవసరమైన పరికరాలను కొనుగోలు చేయడం, ఓటు హక్కు గురించి అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడంలాంటి వాటిపై భారత ఎన్నికల సంఘం భారీగా ఖర్చు పెడుతుంది.ఇండియన్ ఎక్స్‌ప్రెస్' వెల్లడించిన సమాచారం ప్రకారం 2019లో 32 జాతీయ, రాష్ట్ర పార్టీలు ఉమ్మడిగా ఖర్చు చేసిన రూ. 2,994 కోట్లలో, రూ. 529 కోట్లను నేరుగా తమ తమ అభ్యర్థులకు అందించాయి. 2009 ఎన్నికలలో ఆరు జాతీయ పార్టీలకు చెందిన 388 లోక్‌సభ సభ్యులు రూ.14.20 కోట్లు అందుకున్నట్లు, 2014 ఎన్నికలలో ఐదు జాతీయ పార్టీల నుండి గెలుపొందిన 342 అభ్యర్థులు ఉమ్మడిగా రూ.75.60 కోట్లు అందుకున్నట్లు తమ డిక్లరేషన్ పత్రాలలో వెల్లడించినట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫారమ్స్ తెలిపింది.భారీ స్థాయిలో ఎన్నికల నిర్వహణకు వ్యయప్రయాసలతో పాటు ఖచ్చితమైన ప్రణాళిక అవసరం. 2019లో రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా, స్వాతంత్ర్యానంతరం అక్టోబర్ 25, 1951 నుండి ఫిబ్రవరి 21, 1952 వరకు 68 దశల్లో దేశంలో జరిగిన మొట్టమొదటి ఎన్నికలకు రూ. 10.45 కోట్లు, 2014 ఎన్నికలకు రూ.3,870 కోట్లు ఖర్చయినట్లు ప్రభుత్వం తెలిపింది. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికలకు ప్రభుత్వం రూ. 50,000 కోట్లు వెచ్చించినట్లునట్లు సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ నివేదించింది. ఈ లెక్కన 2024 ఎన్నికలకు దాదాపు ఒక లక్షా ఇరవై వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. ఇందులో 20% ఎన్నికల నిర్వహణ కోసం భారత ఎన్నికల సంఘం, మిగతా 80 శాతం వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ప్రచారం కోసం ఖర్చు పెడతారని ఫస్ట్ పోస్ట్ సంస్థ తెలిపింది.1951లో ఒక్కో ఓటర్ కోసం కేవలం 6 పైసలు వ్యయమవగా 2014లో అది రూ.46కి పెరగడం పెరుగుతున్న ఆర్థిక భారాన్ని సూచిస్తుంది. సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ చైర్మన్ ఎన్ భాస్కరరావు బ్లూమ్‌బెర్గ్‌తో మాట్లాడుతూ ఎన్నికల ఖర్చులో ఎక్కువ భాగం సామాజిక మాధ్యమాల ప్రచారానికి కేటాయిస్తున్నట్లు చెప్పారు. భాస్కరరావు అభిప్రాయంతో ఏకీభవిస్తూ కొలంబియా యూనివర్సిటీ లెక్చరర్ సైమన్ చౌచర్డ్ ఓటర్లను ఆకర్షించడానికి రాజకీయ నాయకులు ఖర్చులకు ఏమాత్రం వెరవక వినూత్న పోకడలను ఆశ్రయిస్తున్నారన్నారు. విజయమే లక్ష్యంగా అభ్యర్థులు ఓటర్లకు డబ్బులు ఎరవేయడం, బహుమతులు ఇవ్వడంతో పాటు విభిన్న రకాల వస్తువులతో ప్రచారం చేస్తుండడంతో అవి విక్రయించే వ్యాపారులు కూడా లబ్ధి పొందుతున్నారు అని అన్నారు.ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం 2019 లోక్‌సభ ఎన్నికలు పూర్తయినప్పటి నుండి ఇవిఎంల సేకరణ, నిర్వహణ వ్యయం గణనీయంగా పెరిగింది. ఎన్నికల తర్వాత తొలి బడ్జెట్‌లో కేంద్రం ఇందుకు గాను రూ. 25 కోట్లు కేటాయించగా ప్రస్తుత సంవత్సరపు బడ్జెట్‌లో, ఇవిఎంల కోసం తొలుత రూ. 1,891.8 కోట్లు, తదుపరి శీతాకాల సమావేశాల్లో రూ. 611.27 కోట్ల గ్రాంట్‌ల కోసం అదనపు డిమాండ్‌ను ప్రవేశపెట్టింది. పాలనాపరంగా ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బందికి వేతనాలతో పాటు వాలంటీర్లకు పారితోషికం, శిక్షణా తరగతులకు హాజరయ్యే వారికి కరువు భత్యం, ప్రయాణ ఖర్చులు చెల్లిస్తారు.ఎన్నికల సంఘం ప్రింట్, ఎలక్ట్రానిక్, సామాజిక మాధ్యమాల ద్వారా ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ప్రచారం చేయడం, అభ్యర్థుల ఎన్నికల ప్రచార పర్యవేక్షణ, సున్నితమైన పోలింగ్ బూత్‌ల వద్ద అవకతవకలు జరగకుండా సజావుగా పూర్తి పారదర్శకంగా జరిగేందుకు వీడియో రికార్డింగ్ చేయడం, ఎన్నికల అనంతరం ఇవిఎంలకు పకడ్బందీగా సీళ్లు వేసి పూర్తి బందోబస్తుతో ఎన్నికల లెక్కింపు తేదీ వరకు భద్రతా కేంద్రాలకు తరలించి అక్కడ పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం, చివరిగా లెక్కింపు కేంద్రాలకు తరలించి అక్కడ ఓట్ల లెక్కింపు తరువాత ఫలితాలను వెల్లడించి గెలుపొందిన అభ్యర్థులకు ధృవీకరణ పత్రాలను అందచేయడానికి భారీ మొత్తంలో ఖర్చవుతుంది. భారత ఎన్నికల సంఘం మార్చి 22, 2024 న విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం ఎన్నికల అధికారికి రోజుకు రూ. 350, పోలింగ్ అధికారులకు రోజుకు రూ. 250, సహాయ సిబ్బందికి రోజుకు రూ. 200 చెల్లిస్తుంది.

# వేములవాడ రాజన్న సన్నిధిలో మోడీ..

**- కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతి సిండికేట్ కుటుంబ పార్టీలు..**
**- త్రిబుల్ ఆర్ సినిమా రికార్డ్స్, డబుల్ ఆర్ టాక్స్ మించిపోయింది..**
**- పీవీనీ కాంగ్రెస్ పార్టీ ఘోరంగా అవమానించింది..**
**- కాంగ్రెస్ పార్టీ మేడిన్ బ్రిటిష్,**
**- మోడీ బ్యాంక్ బ్యాలెన్స్ రూ.5 లక్షలు మాత్రమే.. బండి**
**- వేములవాడలో ప్రధాని నరేంద్ర మోడీ..**





వేములవాడ : దక్షిణ కాశీ ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దేశ ప్రధాని నరేంద్ర మోడీ కిఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాజన్నకు అతి ప్రీతిపాత్రమైన కోడిమొక్కులు చెల్లించుకుని, శ్రీ రాజరాజేశ్వరి, శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు అప్పల భీమశంకర శర్మ, శరత్ శర్మ తీర్థప్రసాదలిచి ఆశీర్వచనం గావించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ అవినీతి సిండికేట్ కుటుంబ పార్టీలు అనిదేశ ప్రధాని మోడీ మండిపడ్డారు. బుధవారం వేములవాడలోని బీజేపీ నిర్వహించిన భారీ బహిరంగ సభకు నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, అదిలాబాద్ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమస శ్రీనివాస్ అభ్యర్థుల పక్షాన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ బి ఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ఒకటేనని ఆ రెండు పార్టీలు నానానికి బొమ్మ బరుసు లాంటివారని ఎద్దేవా చేశారు. ఆ రెండు పార్టీలను కలుపుతుంది అవినీతి అని మండిపడ్డారు, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలో నుండి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. బిజెపి దేశ రక్షణ చూస్తది, కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు ఫ్యామిలీ ఫస్ట్ , అవినీతి అనేది ఆ రెండు పార్టీల కనిపించే ఉమ్మడి లక్షణం అని అన్నారు. కాంగ్రెస్ పై ఓటుకు నోటు ఆరోపణ చేసిన బిఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేయలేక పోయిందని, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక



కాళేశ్వరం ప్రాజెక్టు స్కాంపై బీఆర్ఎస్ పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటమి ఖాయమని, బిఆర్ఎస్ పత్తా లేదన్నారు. ప్రజలు ఎన్డీఏ వైపు నిలుస్తున్నారన్నారు. గత లోకసభ ఎన్నికల్లో రెండుసార్లు ఓటేసి తనకు ప్రధానిగా అవకాశం ఇస్తే దేశానికి సేవ చేస్తున్నానని అన్నారు,దేశ భద్రతే తమకు తొలి ప్రాధాన్యమని ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.పీవీ నరసింహారావు మరణిస్తే కనీసం పార్టీ తరపున చేయవలసిన మర్యాదలు చేయలేదని ఘోరంగా అవమానించిన దరిద్రపు పార్టీ కాంగ్రెస్ అని, బిజెపి ప్రభుత్వం పీవీ నరసింహారావుకు భారతరత్నతో అరుదైన గౌరవం ఇచ్చి ఆయన టీవీ పెంచిన ఘనత బిజెపి దాని వెల్లడించారు.తెలంగాణలో డబుల్ ఆర్ ఆర్ టాక్స్ నడుస్తుంది.. వసుళ్లలో త్రిబుల్ ఆర్ సినిమాను ఆర్ ఆర్ టాక్స్ మించిపోయిందని, త్రిబుల్ ఆర్ సినిమా 1000 కోట్లు సాధిస్తే.. ఆర్ ఆర్ మాత్రం కొన్ని రోజుల్లోనే ఆ రికార్డును బ్రేక్ చేసిందని సెటర్లు వేశారు. ఆర్ ఆర్ నుండి తెలంగాణ బంధ విముక్తి కల్పించాలని కోరారు. అంబానీ, ఆదాని నిఇన్నాళ్లు విమర్శించిన కాంగ్రెస్ నేడు ఆపివేసిందని మరి వాళ్ళ దగ్గర నుండి కాంగ్రెస్ ఎంత డబ్బులు తీసుకుందని ప్రశ్నించారు.

# కురుమూర్తి ప్రసాదం వద్దు నాయనా

**- భక్తి భావంతో కళ్లు మూసుకొని ప్రసాదం తిన్నామో అంతే సంగతులు**
**- పవిత్రమైన ప్రసాదాల్లో నాణ్యత లేకుండా దర్శనం**
**- ఆందోళన చెందుతున్న భక్తులు, వివాదాలకు కేరాఫ్ గా**
**- ఆలయ అధికారుల్లో మాత్రం మార్పు శూన్యం, నిత్యం వేల సంఖ్యలో భక్తులు**
**- ఉడికి ఉడికించని(నాన్ వలు)పులిహోర ప్రసాదం**
**- సంబంధింత అధికారులపై చర్యలు తీసుకోవాలి**
**- భక్తులు మండలం ప్రజలు ప్రజాసంఘాలు మేధావులు**



దేవరకద్ర ప్రతినిధి, మే 08(తీన్మార్ న్యూస్): దేవుడి ప్రసాదమనగానే కళ్ల కద్దుకుని కళ్లు మూసుకుని భక్తిభావంతో ఆరగిస్తాం. ఇది తరతరాలుగా, యుగయుగాలుగా వస్తున్న ఆచారం కానీ కాలం మారుతోంది. భక్తి భావంతో కళ్లు మూసుకొని ప్రసాదం తిన్నమంటే అంతే సంగతులు, పవిత్రమైన ప్రసాదాల్లో నాణ్యత లేకుండా దర్శనమిస్తున్నాయి. భక్తుల మనోభావాలతో ఆటలాడుతున్నాయి. పవిత్రంగా భావించే వెంకన్న లడ్డూ పులిహోర వద్దు నాయనపై అనుకునేలా మారింది. తెలంగాణ పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి జాతర స్వామి ఆలయంలో సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ప్రసాదం తయారీలో సిబ్బంది అజాగ్రత్త భక్తుల ప్రాణాల మీదకు వస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా వెలుగులోకి వచ్చిన ఓ ఘటనే దీనికి నిదర్శనంగా మహబూబ్ నగర్ జిల్లా, చిన్న చింతకుంట మండలం, అమ్మాపురం గ్రామ సమీపంలో వెలిసిన భక్తుల కోరికలలో తీర్చే కురుమూర్తి రాయుడు ఆమావాస్య రోజు భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడానికి వస్తుంటారు. ఆలయంలో స్వామి వారిని దర్శనం చేసుకున్న తర్వాత స్వామివారి ప్రసాదాల విక్రయశాలలో పులిహోర ప్రసాదాలు కొనుగోలు చేసి ఆలయ ఆవరణలో తినేందుకు ప్రసాదాలు స్వీకరిస్తారు.





కురుమూర్తి స్వామి జాతర పేరు చెప్పగానే టక్కున గుర్తొచ్చేది పులిహోర లడ్డూ కురుమూర్తి జాతరకు వెళ్లే భక్తులు మహాప్రసాదం కోసం కౌంటర్ల ముందు బారులుదీరుతారు. ఇంటిల్లిపాదితో పాటు బంధువులకూ లడ్డూ ప్రసాదాన్ని పంచిపెట్టి మహాభాగ్యంగా మురిసిపోతారు భక్తులు.అసలు ఎవరైనా కురుమూర్తి వెళ్లారంటే చాలు లడ్డూ ఏదీ అని టక్కున అడుగుతారు. అంతటి పరమపవిత్ర ప్రసాదం తయారీలో అనునిత్యం ఏదో ఓ పొరపాటు దొర్లుతూనే ఉంది. అమావాస్య రోజు ఆలయ ప్రాంగణంలో కూర్చొని భక్తులు ప్రసాదం తింటుండగా పులిహోర నాణ్యత లేకుండా ఉడికి ఉడికించని బియ్యం బియ్యంతో నాన్ వాలు తో పులిహోర భక్తులు తినకుండా చెత్త డబ్బాలో తిట్టుకుంటూ పారేవేస్తున్నారు. పవిత్రమైన పులిహోర లడ్డూను అపవిత్రంగా మార్చుతున్నారు. ఇంకా అధికారుల్లో టేక్ ఇట్ ఈజీ పాలసీ మాత్రం పోవట్లేదు. ప్రసాదాలపై ఎన్నిసార్లు, ఎంతమంది ఫిర్యాదులు చేసినా వారు మాత్రం చాలా లైట్ తీసుకుంటున్నారు. ఫలితంగా మరోసారి ప్రసాదాల నాణ్యతపై దుమారం రేగింది. ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎందుకు పట్టించుకోవడం లేదు.ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పేది ఎవరు? ఆ దేవుడికే తెలియాలని, ప్రసాదం తయారీలో నిర్లక్ష్యం సరైంది కాదని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఆలయ అధికారులు మాత్రం అలాంటిదేం లేదంటూ బుకాయిస్తున్నారు. లడ్డూ తయారీలో నాణ్యతను పాటిస్తున్నామంటూ చెప్పుకొస్తున్నారు. ఆలయ అధికారుల్లో మాత్రం మార్పు రావడంలేదంటూ భక్తులు మండిపడుతున్నారు. కురుమూర్తి జాతర ఆలయం వివాదాలకు కేరాఫ్‌గా అడ్రస్‌గా మారుతోంది. నిత్యం ఏదో ఒక వివాదం దేవాలయంలో రాజుకుంటోంది. మొన్నటి దాక అక్రమాలు,అవినీతి లొల్లి నడవగా ఇప్పుడు పులిహోర ప్రసాదంలో బయటపడటంతో మళ్లీ వివాదం నెలకొంది. నిత్యం వేల సంఖ్యలో భక్తులు కురుమూర్తి స్వామి జాతరకు అమావాస్య రోజు స్వామి వారిని దర్శించుకోవడానికి వస్తుంటారు. ఇప్పటికైనా సంబంధింత అధికారులపై చర్యలు తీసుకోవాలని భక్తులు, మండలం ప్రజలు, ప్రజా సంఘాలు, మేధావులు డిమాండ్ చేస్తున్నారు.



# మొబైల్ కోర్టు ఆదేశాలను సస్పెండ్ చేసిన తెలంగాణ హైకోర్టు

**- రాజాపురం స్థల వివాదంలో బాధితులకు ఊరట**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 08(తీన్మార్ న్యూస్): జిల్లాలోని ములకలపల్లి మండలం, జగన్నాధపురం రెవెన్యూ గ్రామ పరిధిలో గల రాజాపురం గ్రామంలో సర్వే నంబరు 618/2 లో ఉన్న సుమారు యకరంన్నర స్థలాన్ని సీతాయిగూడెం పంచాయతీ కొమ్ముగుడెం గ్రామానికి చెందిన మడి వెంకటేశ్వర్లు అలియాస్ ఎలిశా మరియు అతని కుమారుడు మడి వినోద్ అలియాస్ డేవిడ్ సన్ లు ఆక్రమించారని గతంలో వివాదం రేగిన సంగతి పాఠకులకు విధితమే. ఈ విషయంలో జరిగిన వాగ్వాదంలో మడివి వినోద్ అలియాస్ డేవిడ్ సన్ అతని అనుచరులు బాధితులైన ఊకే రాజేంద్ర ప్రసాద్ మరియు వారి కుటుంబ సభ్యులపై తుపాకీ గురిపెట్టి అల్లకల్లోలం సృష్టించిన విషయంలో మడి వినోద్ అలియాస్ డేవిడ్ సన్ అతని అనుచరులపై కేసు నమోదు కావడమే కాకుండా రీమాండుకు కూడా వెళ్లారు. అప్పట్లో ఈ విషయం సంచలనంగా మారింది. ఐతే ఈ కేసులో మడి వెంకటేశ్వర్లు అలియాస్ ఎలిశా మొబైల్ కోర్టులో తప్పుడు పత్రాలు సమర్పించారని బాదితులు తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ కేసును విచారించిన తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం భద్రాచలం మొబైల్ కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను సస్పెండ్ చేసింది. దీంతో బాదితులైన ఊకె రాజేంద్ర ప్రసాద్ కుటుంబ సభ్యులకు ఏడాది కాలంగా ఎదురుచూస్తున్న ఊరట లభించింది.

### సినిమాలో కూడా లేనన్ని ట్విస్టులు

రాజాపురం స్థల వివాదంలో చోటుచేసుకున్నన్ని మలుపులు సినిమాల్లో కూడా చూసి ఉండరు. మెయిన్ రోడ్డు పక్కన డిమాండు కలిగి ఉన్న స్థలం కావడంతో ఒక దశలో మడివి వెంకటేశ్వర్లు అలియాస్ ఎలిశా కొడుకు మడివి వినోద్ అలియాస్ డేవిడ్ సన్ తన అనుచరులతో కలిసి బాదితులైన ఊకె రాజేంద్ర ప్రసాద్ అతని కుటుంబ సభ్యులపై ఎయిర్ గన్ తో కాల్చేస్తానంటూ పెద్ద వీరంగం సృష్టించారు..... అడ్డు వచ్చిన గ్రామస్తులను సైతం తుపాకి చూపించి బెదిరించారు. ఈ విషయం అప్పట్లో సంచలనంగా మారింది. పోలీసులు మడివి వినోద్ అలియాస్ డేవిడ్ సన్ మరియు అతని అనుచరులపై కేసు నమోదు చేసి రిమాండుకు పంపారు. కేసు ఇంకా విచారణలో ఉంది. ఒకవైపు కొడుకు తుపాకులతో బెదిరిస్తుండగా తండ్రి మొబైల్ కోర్టులో కేసు పెట్టాడు. అంతే కాకుండా అక్కడొక ఆనాథాశ్రమం ఉందని నమ్మించే ప్రయత్నం కూడా చేసారు ఆక్రమణదారులు. తగిన అర్హతలు, సరైన అనుమతులు లేకుండా తప్పుడు దారులలో ఒక ఇంగ్లీషు మీడియం పాఠశాలను ఏర్పాటు చేయబోయి విఫలం అయ్యారు. ఇలా బాధితులకు వ్యతిరేఖంగా ఎన్ని కూయుక్తులు పన్నినప్పటికీ బాదితులు మొబైల్ కోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ తెలంగాణ ఉన్నత న్యాయస్థానంలో న్యాయ పోరాటం మొదలుపెట్టారు.... ఈ మధ్య కాలంలో బాదితులు కేసు ఓడిపోయారంటూ ఎన్నో దుష్ప్రచారాలు చేస్తున్నా కూడా న్యాయం గెలుస్తుందని గట్టి నమ్మకంతో ఉన్నామని బాదితులు తెలిపారు. వీరి నమ్మకం వమ్ము కాకుండా తెలంగాణ హైకోర్టు మొబైల్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సస్పెండ్ చేస్తూ స్టే విధించింది. హైకోర్టు నిర్ణయం పై బాధితులతో పాటు గ్రామస్తులు కూడా ఆనందం వ్యక్తం చేశారు.

# దేవరకొండ నియోజకవర్గం లో ఇంటింటి ప్రచారం

**– పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్**

దేవరకొండ, మే 08(తీన్మార్ న్యూస్): చందంపేట మండల పరిధిలోని చందంపేట, ముదుదండ్ల, పోల్య నాయక్ తండా గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల నేపత్యంలో ఇంటింటి ప్రచారం లో ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే కి పెద్దఎత్తున స్వాగతం చందంపేట, ముదుదండ్ల, పొల్య నాయక తండా గ్రామ ప్రజల ఘనంగా స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోరుతూ ఊరూరా ప్రచారం నిర్వహిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, గత 10సంవత్సరాలుగా మోసిపోతూనే మళ్ళీ మోసపోతే గోసపడుతాం, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలంటే హస్తం గుర్తుకు ఓటు వెయ్యాలి, బీజేపీ పార్టీ దొంగ హామీలతో 10 సంవత్సరాలు దేశాన్ని మోసం చేసింది అని ఆయన మండిపడ్డారు. మళ్ళీ మాయమాటలు చెపుతూ ప్రజల మధ్యలో తిరుగుతూ అబద్ధపు ప్రచారాలు చేస్తూ ఓటు అడగడానికి వస్తున్నారని గుర్తు చేశారు. దేశం అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి. అధికార అండదండలతో 10 సంవత్సరాలు బిఆర్ఎస్ నాయకులు దేవరకొండ అభివృద్ధిని తుంగలో తొక్కారు. ఈసారి చందంపేట మండలంలో మన అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి భారీ మెజారిటీ అందించాలనీ కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తను కాపాడుకుంటాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జాలె నర్సింహా రెడ్డి,ఎంపీపీ నూన్సవత్ పార్వతి చందు నాయక్,





మండల జెడ్పీటిసి బుజ్జి లచ్చిరాం నాయక్, మండల పార్టీ అధ్యక్షులు బధ్య నాయక్, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, మండల ప్రజాప్రతినిధులు, మండల పార్టీ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, వివిధ గ్రామ అధ్యక్షులు, పార్టీ ముఖ్యనాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ రెడ్ క్రాస్ సొసైటీ దినోత్సవం

ఆత్మకూర్, మే 08(తీన్మార్ న్యూస్): ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ వ్యవస్థాపకులు జాన్ హెర్నీ డొనేట్ చిత్రపటానికి డాక్టర్ మురళీధర్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ ప్రాణదానం కన్నా మించిన త్యాగం మరొకటి లేదని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరపున దేశవ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద ప్రజలకు అండగా రెడ్ క్రాస్ సంస్థ ముందు ఉంటుందని రక్తదాన శిబిరాలు నిర్వహించి ఎంతోమంది అభాగ్యులకు ప్రాణదానం చేసామని అన్నారు. తదనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా రెడ్ క్రాస్ దినోత్సవం జరుపుకుంటున్నామని సేవా కార్యక్రమాలలో రెడ్ క్రాస్ సంస్థ ఎప్పుడు ముందుంటుందని రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు జాన్ హెర్నీ డొనేట్ స్ఫూర్తితో యువత సేవా కార్యక్రమాలు ముందుండాలని వారి




ఆశయాలు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా కోఆర్డినేటర్ ఆర్ రాజేంద్ర కుమార్, జిల్లా పాలకమండలి సభ్యులు గోనూరు యాదగిరి గంధం, నాగరాజ్ సత్తార్, ఆనంద్ గౌడ్, లక్ష్మీపతి, సంతోష్, కంప్యూటర్ ఆపరేటర్ పాషా లలిత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం" సందర్భంగా రక్తదాతలకు సన్మానం

**– లైఫ్ షేర్ ఫౌండేషన్ స్థాపకుడు పోకబత్తిని రాజేష్**






నేరేడుచర్ల, మే 08(తీన్మార్ న్యూస్): ప్రపంచ వ్యాప్తంగా రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలు ఇతర స్వచ్ఛంద సంస్థల రక్తదాన శిబిరాల సందర్భంలో తమ మానవత్వాన్ని చాటుతూ రక్తదానం చేస్తూ అత్యవసర చికిత్సల సందర్భాల్లో రక్తం అవసరం అవుతున్న ఎంతోమంది ప్రమాద బాధితులు మరియు రోగుల ప్రాణాలు రక్తదాతలు నిలుపుతున్నారు. నేరేడుచర్ల పట్టణ పరిసర ప్రాంతాల్లో రక్తం అవసరమయ్యే బాధితులకు రోగులకు లైఫ్ షేర్ ఫౌండేషన్ ద్వారా వ్యవస్థాపకుడు పోకబత్తిని రాజేష్( నేరేడుచర్ల) తను 34 సార్లు రక్తదానం చేయడంతో పాటు గత నాలుగు సంవత్సరాలుగా తన స్నేహితులను రక్తదానం చేయడంలో ప్రోత్సహిస్తూ మానవత్వం కలిగిన యువకులతో రక్తదానం చేయిస్తూ రక్తం అందించడంలో అవిరల సేవలు లైఫ్ షేర్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నాడు. ఇదేవిధంగా పట్టణానికి చెందిన యారవ సురేష్, దేవిరెడ్డి నాగిరెడ్డి లు ఈ విధంగా రక్త దాతలుగా సేవలందించడం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నేరేడుచర్ల లయన్స్ క్లబ్ వీరి సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కరించింది రానున్న కాలంలో అనేకమంది వీరి స్ఫూర్తితో రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరింది. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి, క్లబ్ డిస్టిక్ చైర్పర్సన్ బట్టు మధు, పూర్వాధ్యక్షుడు కందిబండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కర్రీ సూర్యనారాయణ రెడ్డి, రాచకొండ శ్రీనివాసరావు, సభ్యులు ఎస్.కె యూసఫ్, చిత్తలూరి సైదులు, ఉప్పుల లక్ష్మారెడ్డి, చిలక రాజు, శ్రీను, పాశం లూకాస్, కొత్త లక్ష్మణ్, చామకూరి వీరయ్య, శ్రీనివాసరెడ్డి, వాసవి వనిత క్లబ్ సభ్యులు గెల్లి లక్ష్మీనారాయణ, కంది బండ శ్రీనివాస్, తాళ్లూరి శ్రీనివాస్, గజ్జల కోటేశ్వరరావు, జూలూరు అశోక్, రాచకొండ శీను, నటరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే సమగ్రాభివృద్ధి

**– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పడకంటి శేఖర్ గౌడ్**

యాచారం, మే 08(తీన్మార్ న్యూస్): దేశ, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పడకంటి శేఖర్ గౌడ్ అన్నారు. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా యాచారం మండలంలోని మాల్ గ్రామంలో పలు కాలనీల్లో బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పడకంటి శేఖర్ గౌడ్ మాట్లాడుతు అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు గుండ్లపల్లి మురళి, మాస బాలరాజు, సోప్పరి శ్రీనివాస్, గడల సాయి కుమార్ తధితరులు పాల్గొన్నారు.



# రాజపేటలో ఘనంగా డిసిసిబి చైర్మన్ మహేందర్ అన్న జన్మదిన వేడుకలు

రాజాపేట, మే 08(తీన్మార్ న్యూస్): రాజాపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి రామిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహము కూడలి వద్ద భారీ కేక్ ను కట్ చేశారు. బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. గొంగిడి మహేందర్ రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అంతకుముందు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిద వీరేశం, మండల మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాల్ లక్ష్మి, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ, మోత్కుపల్లి ప్రవీణ్, పాండవుల భాను ప్రకాష్ గౌడ్, మండల సెక్రెటరీ జనరల్ సంధిలా భాస్కర్ గౌడ్, నా గిర్తి జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షులు మొలుగు సోమలింగం, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకుల జశ్వంత్, బొంగుని ఉప్పలయ్య, మండల శాఖ ఉపాధ్యక్షులు రేగు సిద్ధులు, గుర్రం నరసింహులు, గొల్లపల్లి సాయి, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ కాకల ఉపేందర్, చింతలకోటయ్య, కూతురు లింగం, చింతల దాస్, జాల గ్రామ తాజా మాజీ సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# ఎల్లంపల్లిలో కాంగ్రెస్ ప్రచారం





టేక్మాల్, మే 08(తీన్మార్ న్యూస్): టేక్మాల్ మండలం, ఎల్లంపల్లి గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు జహీరాబాద్ కాంగ్రెస్ పార్టి పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కర్ కి మద్దతుగా చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎల్లంపల్లి వడ్డెర కాలనీలో చేపట్టిన ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వంద రోజులలో చేసిన అభివృద్ధి పనులు మరియు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కె గ్యాస్ సిలిండర్, 10 లక్షల ఆరోగ్యశ్రీ పెంపు, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు హామీలను నెరవేర్చడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివశంకర్ మరియు రాజేష్ గౌడ్, యాదయ్య, సాయిబాబా, నవీన్, కొండియాదగిరి, శంకర్, సిహెచ్ రమేష్, విఠల్, నారాయణ, బండమీది శివకుమార్, ఓంకార్, శేకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పిన్నంచర్లలో బిజెపిలో భారీగా చేరికలు

ఆత్మకూర్, మే 08(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం, పిన్నంచర్ల గ్రామంలో గ్రామ బిజెపి అధ్యక్షులు ఆరేపల్లి విజయకుమార్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బిజెపి పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూ భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన మోడీ చేసిన దేశ అభివృద్ధి లో భాగంగా తమ వంతు కృషి చేయాలని సంకల్పంతో పాలమూరు ఎంపీ బిజెపి అభ్యర్థి డీకే అరుణమ్మ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ నాయకులు అశోక్ యాదవ్,శివరాం యాదవ్, అశోక్ నంద, మున్నూరు మహేంద్ర, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు



# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**– కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**

మంచాల, మే 08(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలంలోని ఆరుట్ల,చె న్నారెడ్డి గూడ, బండలేమూర్ గ్రామాల్లో వడగండ్ల వానతో నష్టపోయిన పంటలను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించి రైతులను పరామర్శించారు. గతరాత్రి అకాల వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను అన్నివిధాలుగా ఆదుకుంటా మని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం రోజున ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ఆరుట్ల, చెన్నారెడ్డి గూడ, బండలేమూర్ గ్రామాల్లోని రైతుల పొలాల వద్దకు వెళ్లి వడగండ్ల వానతో ధ్వంసం అయిన ఆరుట్ల గ్రామానికి చెందిన రైతులు లచ్చగారి శేఖర్ రెడ్డి, చిందం అడివయ్య, చిందం శంకరయ్య, చిందం వెంకటయ్య, దండు జైపాల్ రెడ్డి, భగవంత్ రెడ్డి, దండు జగాల్ రెడ్డి, చింతపల్లి కృష్ణారెడ్డి, పుణ్యమూర్తి మల్లయ్య, మెండు వెంకట్ రెడ్డి, మైపాల్ రెడ్డి, కొట్టాముల మల్లయ్య, కావలి మారయ్య,






దాసరమోని శంకరయ్య, గంట కరుణాకర్ రెడ్డి, గంట నర్సిరెడ్డిలకు చెందిన బొప్పాయి, మామిడి, వరి ఇతర కూరగాయల పంటలను పరిశీలించి నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో అతివృష్టికి అనావృష్టికి నష్టపోయిన రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు ఆదుకునే పాపాన పోలేదని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రకృతి విపత్తులలో నష్టపోయిన రైతులకు న్యాయం చేసిందని ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం తగిన నష్టపరిహారం చెల్లించి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆయన అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విజమూరి రాంరెడ్డి, ఎంపీటీసీలు కావలి శ్రీనివాస్, ఎదమ నరేందర్ రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్లు వెదిరే హన్మంత్ రెడ్డి, జెనిగ వెంకటేష్, చీమల జంగయ్య యాదవ్, ఆరుట్ల గ్రామ అధ్యక్షుడు రావుల భాషయ్య, అనంగళ్ల యాదయ్య, కావలి బుగ్గరాములు,ముచ్చర్ల వెంకటేష్, గుడిమల్ల చంద్రయ్య, మారగొని మాసయ్య గౌడ్, మార సురేష్, సాతిరి ఎల్లేశ్, అంతటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆత్మకూరు మండలానికి చల్లా వంశీచందర్ రెడ్డి రాక

ఆత్మకూర్, మే 08(తీన్మార్ న్యూస్): ఆత్మకూర్ పట్టణ కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల భాగంగా మహబూబ్నగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారహెూర కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు ఇంటింటి ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చల్లా వంశీచందర్ రెడ్డి, మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, టిపిసిసి అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ అధ్యక్షులు నాగరాజుగౌడ్, కత్తెపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, తదితర నాయకులు రానున్నారు. కావున ఇట్టి కార్యక్రమానికి కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ,పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, మాజీ మండల అధ్యక్షులు రహమతుల ఒక ప్రకటనలో తెలిపారు.



# మేడారం లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశి గెలుపు కోసం గడపగడపకు ప్రచారం

ధర్మారం: మండలంలోని నంది మేడారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతి ఓటరుకు 6 గ్యారెంటీల ద్వారా మహిళలు పేద ప్రజలు 500 లకే గ్యాస్ సిలిండర్ ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు తదితర అంశాల గురించి ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటా ప్రచారంనిర్వహించారు ఈనెల13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకే ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఒటర్లను అభ్యర్థించారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, కాడే సూర్యనారాయణ,దేవి జనార్ధ కారేటి వేను, సరిత తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎస్.ఆర్ నగర్ లో హాస్టల్ నిర్వాహకుల దాడి

హైదరాబాద్: తల్లిని దూషించావెందుకని ప్రశ్నించిన యువకుడి పై హాస్టల్ నిర్వాహకులు మూక్కుమ్మడిగా దాడికి పాల్పడిన ఘటన ఎస్.ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితులు, పోలీసుల కథనం ప్రకారం. పల్నాడు జిల్లా పెదకూరపాడుకు చెందిన సయ్యద్ అసిఫ్ బీకెట్ పూర్తి చేసుకుని నగరానికి వచ్చి ఎస్.ఆర్ నగర్ లోని శ్రీ బాలాజీ బాయిస్ హాస్టల్ ఉంటూ కంప్యూటర్ కోర్సు నెర్చుకుంటున్నాడు. కాగా ఆదివారం తనను కలిసేందుకు తన స్వగ్రామం నుంచి స్నేహితుడైన జహీర్ అనే ప్రైవేటు ఉద్యోగి వచ్చాడు. హాస్టల్లోని వాష్ రూమ్ లో జహీర్ ముఖం కడుకున్నాడు. స్నేహితులు ఆసిఫ్, జహీర్లు హాస్టల్ నుంచి బయటకు వస్తుండగా హాస్టల్ నిర్వాహకుడు లోపలికి ఎందుకు తీసుకుని వచ్చావ్ అంటూ వాగ్వివాదానికి దిగి హాస్టల్ నిర్వాహకుడు దుర్భాషలాడి తల్లి పేరుతో తీవ్ర పదజాలంతో దూషించాడు. తన తల్లిని ఎందుకు తిట్టావని ఆసిఫ్ వారిని ప్రశ్నించాడు. ఆవేశానికి లోనైన హాస్టల్ నిర్వాహకుడు, అతని కుటుంబీకులు మూకుమ్మడిగా ఆసీఫ్ పై దాడికి పాల్పడ్డారు. నడి రోడ్డు పై అందరి ముందు యుకుడ్ని పట్టుకుని చితకబాదుతుంటే అక్కడ స్థానికులు భయభ్రాంతులకు గురైయ్యారు. అక్కడ నుంచి తప్పించుకున్న ఆసిఫ్ ఎస్.ఆర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఖాదితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నిజామాబాద్ లోనే పసుపు బోర్డు

నిజామబాద్: దేశం అభివృద్ధి కావాలంటే మరోసారి నరేంద్రమోది ప్రధాని కావాలని అన్నారు నిజామాబాద్ ఎంపి అభ్యర్థి దర్మపురి అరవింద్. ప్రపంచంలో భారత దేశాన్ని విశ్వగురువుగా చేసిన ఘనత మోదికే దక్కుతుందని తెలిపారు. మోపాల్ మండల కేంద్రం లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.. నిజామాబాద్ లోనే పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నారని, జక్రాన్ పల్లి ఎయిర్ పోర్ట్ ఏర్పాటు కూడా బిజెపి తోనే సాధ్యమన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ మరింత అభివృద్ధి కావాలంటే బిజెపి ని గెలిపించాలని కొరారు..

# ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్

**- మండల మాజీ వైస్ ఎంపీపీ పాయం నర్సింగరావు**
**- రెండవ రోజు లింగాలలో విస్తృత ప్రచారం**



తాడ్వాయి: ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని మండల మాజీ వైస్ ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాయం నర్సింగరావు విమర్శించారు. బుధవారం మండలంలోని లింగాల గ్రామంలో రెండు రోజుల నుండి విస్తృతంగా టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత ను మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన నరసింగరావు మాట్లాడుతూ గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలిచ్చి అధికారం లోకి వచ్చింది అని, అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అన్నారు. వరికి బొనస్ 500 ఇస్తామని రైతు భరోసా 15000 ఇస్తామని రుణమాఫీ చేస్తామని మహిళలకు 2500 ఇస్తామని ఇంకా విద్యార్థినులకు స్కూటర్లు ఇస్తామని ఇంకా అనేక మోసపూరిత హామీలిచ్చి అధికారం లోకి వచ్చిన ఈ కాంగ్రెస్ పార్టీ నీ ఓడించి, రైతు పార్టీ అయిన బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత గారి ని గెలిపించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఊకె జగన్ చెన్నూర్ వెంకన్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లోకి కొనసాగుతున్న వలసలు



**- కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానిస్తున్న మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

మల్హార్ రావు: మంథని నియోజకవర్గంలోని కాటారం,మల్హార్ రావుమహాదేవపూర్ తోపాటు పలు మండలాల్లోని ఆయా గ్రామాల నుంచి బీజేపీ, బీఆర్ఎస్, బీఎస్పీ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు, వలసలు గత వారం రోజులుగా ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్న వారికి తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానిస్తున్నారు. బుధవారం ఏగ్లాస్ పూర్, చిల్లపల్లి, రామయ్య పల్లి, ఓదాల, పెద్దంపేట గ్రామాలకు చెందిన వందమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యాలీర్తలు పాల్గొన్నారు.

# అవినీతి, ఆస్తిపాస్తులపై సీబీఐ విచారణకు సిద్ధమా?

**- నా ఆస్తిపాస్తులపై సీబీఐకి లేఖ రాసేందుకు రెడీ**
**- మీకు దమ్ముందా?**
**- కాంగ్రెస్ పార్టీకి ఎక్స్పైరీ డేట్ వచ్చేసింది**
**- నరేంద్ర మోదీ, రాహుల్ గాంధీ మధ్య కొనసాగుతున్న ఎన్నికలివి**
**- ఎవరి నాయకత్వం కావాలో ఆలోచించి ఓటేయండి**
**- కేసీఆర్ సుద్దపూసైతే సీబీఐ రాకుండా ఎందుకు అడ్డుకున్నట్లు?**
**- కరీంనగర్ లో గరీబోళ్ల బిడ్డకుగడీల వారసులకు మధ్య జరుగుతున్న యుద్ధమిది**
**- నావి ప్రజా పోరాటాలు వారివి అవినీతి సంపాదన కోసం ఆరాటం**
**- ఎటువైపు ఉంటారో ఆలోచించి ప్రజాతీర్పు ఇవ్వండి**
**- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్**

"వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని మోసం చేసిన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే నాపై అవినీతి ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ నేతలారా... నా ఆస్తిపాస్తులు, మీరు నాపై చేస్తున్న అవినీతి ఆరోపణలపై సీబీఐ విచారణ కోరేందుకు నేను సిద్ధం. మరి మీ ఆస్తిపాస్తులు, అవినీతి, బినామీ ఆస్తులపై సీబీఐ విచారణకు సిద్ధమా? మీరు ఓకే అంటే సీబీఐకి లేఖ రాసేందుకు నేను సిద్ధం. దమ్ముంటే నా సవాల్ ను స్వీకరించాలి" అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ మంత్రి పొన్నం ప్రభాకర్ సహా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. కరీంనగర్ లో గరీబోళ్ల బిడ్డకు, గడీల వారసులకు మధ్య ఎన్నికల పోరు జరుగుతోందని, ఎవరి పక్షాన నిలిచి ఓటేస్తారో ఆలోచించుకోవాలని ప్రజలను కోరారు. దేశంలో ఎన్నికలు సైతం నరేంద్రమోదీకి, రాహుల్ గాంధీకి మధ్య జరుగుతున్నాయని, ఎవరి నాయకత్వం కావాలో ఆలోచించుకోవాలని సూచించారు. అదే సమయంలో 10 ఏళ్ల ఎన్డీఏ పాలనపై... అంతకుముందు 10 ఏళ్ల యూపీఏ పాలనపై బేరీజు వేసి ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలని విజ&ఝప్తి చేశారు. కేసీఆర్ పెద్ద డ్రామా ఆర్టిస్టు అని, అవినీతికి కేరాఫ్ అడ్రస్ అని విమర్శించారు. తనను, తన కుటుంబాన్ని అరెస్ట్ చేయకుండా ఉండేందుకు సీబీఐని రాష్ట్రంలోకి అడుగుపెట్టకుండా ఉత్తర్వులు ఇచ్చిన కేసీఆర్ .. సిగ్గులేకుండా తాను సుద్దపూసనని, మోదీ అరెస్ట్ చేసేందుకు కుట్ర చేస్తున్నారని చెబుతున్నారని విమర్శించారు.

ఈరోజు కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ సమక్షంలో ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు బీజేపీలో చేరారు. వీరితోపాటు మాజీ జడ్పీటీసీ ఎడ్ల శ్రీను, 47 డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షురాలు అన్నపూర్ణ, ఆరెపల్లి మాజీ సర్పంచ్ కాశెట్టి రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ పాదం రాజుసహా వందలాది బీఆర్ఎస్ నేతలు బీజేపీలో చేరారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్, సీనియర్ నేత ఎర్రం వెంకట్రాజంతోపాటు సుమారు 50 మంది బీఆర్ఎస్ నేతలు ఆ పార్టీకి రాజీనామా చేసి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. మండలాధ్యక్షులు పాదం శివరాజు ఆధ్వర్యంలో చేరిన వీరందరికీ కాషాయ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. ఒక్క విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఇవి దేశానికి సంబంధించిన ఎన్నికలు. నరేంద్ర మోదీకి రాహుల్ గాంధీకి మధ్య జరుగుతున్న ఎన్నికలివి. వీరిద్దరిని బేరీజు వేసుకోవాలని కోరుతున్నా. అదే సమయంలో 10 ఏళ్ల యూపీఏ పాలనను, 10 ఏళ్ల ఎన్డీఏ పాలనను బేరీజు వేయాలని కోరుతున్నా... కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్.... 10 ఏళ్ల యూపీఏ పాలనలో రూ.12 లక్షల కోట్ల అవినీతి... 2జీ స్కాం, బొగ్గు స్కాం, విమానాల స్కాం, కామన్ వెల్త్ గేమ్ స్కాం, ఆదర్శ స్కాం.. ఐపీఎల్, గడ్డి కుంభకోణం, సహారా, ఈఎస్ఐ, హవాలా స్కాం,... ఆఖరికి చెప్పుల స్కాం (ఫేక్ లెదర్ సొసైటీని ఏర్పాటు చేసి బ్యాంకుల నుండి వేల కోట్ల రుణం తీసుకుని ఎగ్గొట్టిన వాళ్లను)లో వేల కోట్ల రుణం తీసుకుని ఎగ్గొట్టిన వ్యాపారులను సంకలో వేసుకుని తిరిగి నీచ చరిత్ర కాంగ్రెస్ దే. దేశం పరువు తీసిన కాంగ్రెస్ పార్టీ నేతలా నీతులు చెప్పేది. గరీబీ హఠావో అనే నినాదంతో ముందుకొచ్చిన కాంగ్రెస్ నేతలు మాత్రమే అమీర్(సంపన్నులు) లు అయ్యారు. పేదలు ఇంకా పేదరికంలోనే మగ్గుతున్నారు. గాంధీ కుటుంబానికే ఈ నినాదం పనికొచ్చిందే తప్ప ప్రజలకు ఏమాత్రం మేలు చేయలేదు..

కానీ మోదీది అవినీతి మచ్చలేని స్వచ్ఛమైన పాలన అందిస్తున్నారు. ఈ దేశం కోసం పనిచేస్తున్నరు. కుటుంబాన్ని పక్కనపెట్టి దేశ ప్రజలే తన కుటుంబంగా భావిస్తున్నారు. అందుకే 140 కోట్ల మందికి గ్యారంటీ మోదీ మాత్రమేనని ప్రజలు నమ్ముతున్నారు. అవినీతి, కుంభకోణాలు, వారసత్వ పాలనతో దేశాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ కు ఎక్స్పైరీ డేట్ వచ్చేసింది. జబ్బు వస్తే టాబ్లెట్లు వేసుకుంటాం. దానిమీద ఎక్స్పైరీ డేట్ ఉంటది... ఆ గడువు ముగిస్తే.. దానిని చెత్త కుప్పలో వేయాల్సిందే... వందేళ్ల కాంగ్రెస్ బతుకంతా కుంభకోణాలు, లంబకోణాలు, కుటుంబ రాజకీయాలే తప్ప ఏనాడూ ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదు.

కరీంనగర్ లో కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా డబ్బులు ఖర్చు పెడుతూ గెలవాలని చూస్తున్నరు. ఇన్ని ప్రలోభాలు పెడుతున్నా లొంగకుండా బీజేపీలో చేరిన నేతలను అభినందిస్తున్నా...దయచేసి కరీంనగర్ లో పోటీ చేస్తున్న మూడు పార్టీల అభ్యర్థులను బేరీజు వేయండి. నావి ప్రజా పోరాటాలు.. వాళ్లది అవినీతితో ఆస్తులు పోగేసుకునే ఆరాటం ఎవరు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారో ఎవరు ప్రజా సమస్యలపై కుటుంబాన్ని పక్కనపెట్టి అలుపెరగని పోరాటాలు చేస్తున్నారో. ఎవరు కరీంనగర్ ఓటు విలువను పెంచి దేశవ్యాప్తంగా కరీంనగర్ ప్రజలకు గౌరవాన్ని తీసుకొచ్చారో, ఎవరు ప్రజల ఆలోచించండి. తీర్పు ఇవ్వాలని కోరుతున్నా. రేపు ఉదయం 8 గంటలకే నరేంద్రమోదీ వేములవాడకు వస్తున్నారు. ఎములాడ రాజన్న ఆలయాన్ని దర్శించుకుంటారు. ఆ తరువాత 9 గంటలకు ఎములాడ బాలానగర్ కోర్టు వద్దనున్న మైదానంలో భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. ఎండలున్న నేపథ్యంలో బహిరంగ సభకు వస్తున్న వారి కోసం కూలర్లు, మజ్జిగ ప్యాకెట్లు, మంచి నీళ్లను అందుబాటులో ఉంచుతున్నాం. ఉదయం 8 గంటల వరకే ఎములాడలోని బాలానగర్ కోర్టు వద్ద గ్రౌండ్ జరిగే బహిరంగ సభకు తరలిరావాలని కోరుతున్నా.

# హోరెత్తుతున్న ప్రచారం

హైదరాబాద్: రాష్ట్రంలో లోక్సభ ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడుతుండటంతో అన్ని పార్టీల ప్రచారం జోరందుకుంది. ఇక మిగిలింది ఐదు రోజులే కావడంతో ఎన్నికల ప్రచారం తుదిదశకు చేరుకుంది. ఈ నేపథ్యంలోనే జాతీయ పార్టీల ఢిల్లీ నేతలు తెలంగాణ గల్లీలకు క్యూ కడుతున్నారు. రాష్ట్రంలో ఎక్కువ సీట్లు సాధించాలన్న లక్ష్యంతో దూకుడుగా ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు రాష్ట్రంలో పర్యటించిన బిజెపి, కాంగ్రెస్ పార్టీల అగ్రనేతలు ఆదివారం నుంచి విస్తృతంగా పర్యటించేలా ప్రణాళికలు ఖరారు చేసుకున్నారు. ఈనేపథ్యం లో ఆయా పార్టీల కీలకనేతలం దరూ ఓటర్లను ఆకర్షించే పనిలో పడ్డారు.బిజెపి తరపున ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆ పార్టీ జాతీయ అధ్యకుడు జెపి నడ్డా, కాంగ్రెస్ తరపున రాహుల్గాంధీ, ప్రియాంకగాంధీ, ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తదితరులు వరుసగా రాష్ట్రంలో పర్యటిస్తారని ఆయా పార్టీల నేతలు తెలిపారు. మరో వైపు రాష్ట్రంలో కీలకమైన బిఆర్ఎస్ తరపున ఆ పార్టీ అధినేత కెసిఆర్ కూడా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈసారి లోక్సభ ఎన్నికల్లో జాతీయ స్థాయిలో 400 సీట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న బిజెపి అందుకు తగినట్టుగా తెలంగాణలో మెజార్టీ స్థానాలు దక్కించుకోవాలని భావిస్తోంది. బిజెపి తరపున ఆ పార్టీ జాతీయ నేతలు నెల రోజులుగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు, ఇతర అగ్రనేతలు పలుమార్లు రాష్ట్రానికి వచ్చారు. పోలింగ్కు ముందు ఓటర్లను ఆకట్టుకునేందుకు మరోమారు ముందుకు వస్తున్నారు.ప్రధాని మోడీ ఈనెల 8, 10 తేదీల్లో రాష్ట్రంలో పర్యటించి బహిరంగ సభల్లో ప్రసంగించనున్నారు. నేడు అమిత్షా, ఆరో తేదీన జేపీ నడ్డాలు రాష్ట్రానికి వస్తున్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్, మల్కాజిగిరిల్లో అమిత్ షా, పెద్దపల్లి, భువనగిరి, నల్లగొండలో నడ్డా ఎన్నికల ప్రచార సభలు నిర్వహించనున్నారు.కాంగ్రెస్ నుంచి అతిరథ మహారథులు లోక్సభ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న తరుణంలో రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ ప్రచార బరిలోకి దిగుతున్నారు. నిజానికి ఈ ఎన్నికల్లో తెలంగాణలో ప్రియాంకగాంధీ కేంద్రంగా ఎన్నికల ప్రచారం నిర్వహించాలని, వీలైనన్ని ఎక్కువసార్లు ఆమెను ప్రచారానికి తీసుకురావాలని టిపిసిసి భావించింది. కానీ, ఇతర రాష్ట్రాల ప్రచార షెడ్యూల్ కారణంగా అది సాధ్యం కాలేదు. 10వ తేదీ వరకు రాహుల్గాంధీ, ప్రియాంకలు కాంగ్రెస్ అభ్యర్థులకు మద్ధతుగా సభలు, రోడ్ షోలలో పాల్గొంటారు. నాంథేడ్ నుంచి నేరుగా నిర్మల్లో జరుగనున్న ఎన్నికల ప్రచార సభకు రాహుల్గాంధీ హాజరుకానున్నారు. అక్కడ అదిలాబాద్ అభ్యర్థి ఆత్రం సుగుణకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. ఆ తరువాత అక్కడి నుంచి నాగర్కర్నూల్ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలోని అలంపూర్, ఎర్రవల్లి కూడలి వద్ద జరురగనున్న ఎన్నికల ప్రచార సభకు సాయంత్రం 5 గంటలకు రాహుల్గాంధీ హాజరవుతారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి.ఈ నెల 9వ తేదీన ఉదయం కరీంనగర్, సాయంత్రం 5 గంటలకు సరూర్ నగర్లోనూ రాహుల్గాంధీ ఎన్నికల ప్రచారం చేయనున్నారు. గాంధీ రాష్ట్ర పర్యటనలో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 6, 7 తేదీల్లో తెలంగాణకు రావాల్సిన ప్రియాంక గాంధీ రాష్ట్ర పర్యటన వాయిదా పడింది. ఈ నెల 10వ తేదీన ఎల్లారెడ్డి, తాండూర్, షాద్నగర్లలో ప్రియాంక గాంధీ ఎన్నికల ప్రచారం చేయనున్నారు. వీరితోపాటు ఏఐసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఎన్నికల ప్రచారానికి హాజరవు తారని టిపిసిసి వర్గాలు తెలిపాయి. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సైతం ఎన్నికల ప్రచారంలో ముందుకెళుతున్నారు. గతంలో రూపొందించిన షెడ్యూల్కు అనుగుణంగానే ఈ నెల 10వ తేదీ వరకు కెసిఆర్ బస్సుయాత్ర ఉంటుందని బిఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. ఈనెల 10వ తేదీన సిరిసిల్లలో రోడ్ షో, సిద్ధిపేటలో బహిరంగ సభతో ఆయన లోక్సభ ఎన్నికల ప్రచారం ముగుస్తుం దని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

**ప్రచారానికి వడదెబ్బ**

తెలంగాణలో బడా నాయకుల సభలకు ప్రజలను తీసుకు రావడం ఇప్పుడు చాలా పార్టీలకు కష్టమైపోయింది. దాంతో అనేక సభలను, రోడ్ షోలను తగ్గించేసుకుంటున్నారు. లోక్ సభ ఎన్నికలకు ఇంకా వారం రోజుల సమయమే ఉంది. ఎండలు ఇటు తెలంగాణలోనూ, అటు ఆంధ్రలోనూ రాజకీయ పార్టీల ప్రచారానికి పెద్ద అడ&థంకిగా తయారయ్యాయి. ఆంధ్రలోనైతే అత్యధిక ఉష్ణోగ్రత 47 డిగ్రీల సెల్సియస్ కూడా దాటుతోంది. వడ దెబ్బకి ఇరు రాష్ట్రాలలో అనేక మంది చనిపో యారు కూడా. వచ్చే వారం అయితే ఎండలు మరింత తీవ్రం కాను న్నాయి. మధ్యాహ్నం 12 నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు ప్రజలు బయట తిరగొద్దని ఆరోగ్య శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఉదయం 10 తర్వాత నుంచి సాయంత్రం 5.00 వరకు ఎండలు తీవ్రంగా ఉండడం వల్ల చాలా మంది ఇళ్లకే పరిమితమవుతున్నారు. నంద్యాల జిల్లాలో శుక్రవారం ఉష్ణోగ్రత 47.7 డిగ్రీల సెల్సియస్ దాటింది. ప్రకాశం, కడప జిల్లాల్లో కూడా ఎండలు మండిపోతు న్నాయి. తెలంగాణలో కూడా గరిష్టంగా 42 డిగ్రీల సెల్సియస్ ఎండలు ఉ న్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకు 3 నుంచి 4 పబ్లిక్ మీటింగ్ లలో ప్రసంగిస్తున్నారు. ఆయన తన ఆరోగ్యం గురించి కూడా పట్టించుకోవడం లేదనే చెప్పాలి. ఆయన హెలికాప్టర్ ద్వారా ఆయా నియోజకవర్గాలకు సమయానికి చేరకుంటున్నారు.బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అయితే చాలా వరకు సాయంత్రం దాటాకే ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఆయన బస్సు యాత్ర ద్వారా రోజుకు ఒకటి లేక రెండు పబ్లిక్ మీటింగ్ లలో ప్రసంగిస్తున్నారు. బిజెపి చెవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అయితే ఇటీవల తాండూర్ సెగ్మెంట్ లో ప్రచారం చేస్తూ డీహైడ్రేషన్ కు గురయ్యాడు. ఇప్పుడాయన ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ ను త్రాగు నీటితో కలుపుకుని ప్రచారం చేస్తున్నాడు. అసదుద్దీన్, అక్బరుద్దీన్, మాధవీలత అయితే పొద్దున, సాయంత్రం అన్న తేడా లేకుండా ప్రచారం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అయితే రోజుకు రెండు మూడు జిల్లాల్లో బస్సు యాత్ర కొనసాగిస్తూ విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఆయన రోడ్ షోకు జనం కూడా బాగానే వస్తున్నారు. ఎన్.చంద్రబాబు నాయుడు అయితే హెలికాప్టర్ లో తిరుగుతూ రోజుకు రెండు మూడు జిల్లాల్లో ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు.

# ప్రారంభమైన ఎపెసెట్ ఫేషియల్ రికగ్నైజేషన్ తో పరీక్ష

హైదరాబాద్, మే 7: తెలంగాణలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కళాశాలల్లో ప్రవేశానికి నిర్వహించనున్నపరీక్షలు మే 7న ప్రారంభమయ్యాయి. మే 11 వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఇందులో మే 7, 8 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా విభాగాలకు; మే 9 - 11 వరకు ఇంజినీరింగ్ విభాగానికి పరీక్షలు నిర్వహించను న్నారు. ఆయాతేదీల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్లో, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండో సెషన్లో పరీక్షలు నిర్వహించనున్నారు. ఫలితాలను మే నెలాఖరులో విడుదల చేయనున్నారు. ఎప్సెట్ పరీక్షల్లో తొలిసారిగా ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్వేర్ను వినియోగిస్తు న్నారు. విద్యార్థుల సందేహాల నివృత్తికి హెల్ప్లైన్లను అధికారులు ఏర్పాటు చేశారు. 74169 23578, 74169 08215 నంబర్లను సంప్రదించవచ్చు. కాగా గతంలో ఎంసెట్గా ఉన్న పేరును ఈసారి ఎప్సెట్గా మార్చి పరీక్షలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. గతంతో పోలిస్తే.. ఈ ఏడాది ఎప్సెట్కు 35 వేలమంది అదనంగా దరఖాస్తు చేసుకున్నారు. పెరిగిన దరఖాస్తులను దృష్టిలో ఉంచుకుని 20 పరీక్షాకేంద్రాలను ఏర్పాటుచేశారు. ఇంజినీరింగ్కు 166, అగ్రికల్చర్ ఫార్మసీకి 135 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు. తెలుగు, ఉర్దూల్లో ఏవైనా పొరపాట్లుంటే ఇంగ్లిష్ ప్రశ్నపత్రాలనే ప్రామాణికంగా తీసుకోను న్నారు. విద్యార్థులు ఇంగ్లిష్ ప్రశ్నలను ఒకటికి రెండుసార్లు చదివి సమాధానం ఇవ్వాలి.

**పరీక్ష విధానం..**

మొత్తం 160 మార్కులకు ఆన్లైన్ విధానంలో రాతపరీక్ష నిర్వహిస్తారు. ఇందులో మ్యాథమెటిక్స్/ బయాలజీ నుంచి 80 ప్రశ్నలు- 80 మార్కులు, ఫిజిక్స్ నుంచి 40 ప్రశ్నలు-40 మార్కులు, కెమిస్ట్రీ నుంచి 40 ప్రశ్నలు-40 మార్కులు. ప్రతిప్రశ్నకు ఒకమార్కు ఉంటుంది. పరీక్షలో నెగెటివ్ మార్కులు ఉండవు. ఇంటర్ మొదటి సంవత్సరం, చివరి సంవత్సరం నుంచి 100 శాతం సిలబస్తో పరీక్ష నిర్వహించనున్నారు. ఇంగ్లిష్, తెలుగు, ఉర్దూ మూడు భాషల్లో ఎప్సెట్ పరీక్ష నిర్వహించను న్నారు. ఉర్దూ మీడియం వారికి చివరి రోజు అయిన మే 12న పరీక్ష ఉంటుందని, వీరికి ఉర్దూ/ఇంగ్లిష్ భాషల్లో పరీక్ష నిర్వహిస్తారు.

**పరీక్ష కేంద్రాలివే...**

ఎప్సెట్ పరీక్షల కోసం రెండు రాష్ట్రాలు కలిపి మొత్తం 135 కేంద్రాల్లో అగ్రికల్చర్, ఫార్మసీ; 166 కేంద్రాల్లో ఇంజినీరింగ్ పరీక్షలు నిర్వహించను న్నారు. తెలంగాణలో హైదరాబాద్, నల్గొండ, కోదాడ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సత్తుపల్లి, కరీంనగర్, మహబూబ్నగర్, సంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, నర్సంపేటలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇక ఏపీలో కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరులలోని కేంద్రాల్లో పరీక్షలు జరుగనున్నాయి.

**విద్యార్థులకు ముఖ్య సూచనలు..**

- ఈసారి పరీక్షల్లో తొలిసారిగా ఫేషియల్ రికగ్నిషన్ విధానం అమలుచేయనున్నారు. అభ్యర్థులు ఆన్లైన్ దరఖాస్తులో జతచేసిన ఫొటోను,అభ్యర్థి ముఖంతో సరిపోల్చి లోపలికి అనుమతిస్తామ న్నారు.
- పరీక్ష సమయానికి 90 నిమిషాల ముందు నుంచే అభ్యర్థులను కేంద్రంలోకి అనుమతిస్తారు. పరీక్ష ప్రారంభమయ్యాక నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతించరు.
- పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను పరీక్ష హాల్టికెట్తోపాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏదైనా ఒరిజినల్ గుర్తింపుకార్డు లేదా కాలేజీ ఐడీ కార్డును పరీక్ష రోజు తీసుకెళ్లాల్సి ఉంటుంది. ముఖ గుర్తింపుతోపాటు.. బయోమెట్రిక్ విధానంలో ఫోటో, కుడిచేతి వేలిముద్ర ద్వారా సరిపోల్చి లోపలికి అనుమతిస్తారు.
- అభ్యర్థులు హాల్టికెట్, ఆన్లైన్ దరఖాస్తు పత్రంతోపాటు ఒక ఫోటో, బ్లాక్ లేదా బ్లూ పెన్ మాత్రమే తీసుకెళ్లాల్సి ఉంటుంది.
- పరీక్ష హాలులో ఇన్విజిలేటర్ సమక్షంలో విద్యార్థులు హాల్టికెట్పై సంతకం చేయాల్సి ఉంటుంది.
- సెల్ఫోన్ సహా ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించరు. - వాటర్ బాటిల్స్ తెచ్చుకోవాల్సిన అవసరం లేదు. పరీక్ష కేంద్రంలో ఇందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయి.
- అభ్యర్థులు తమ చేతులపై గోరింటాకు, పచ్చబొట్లు ఉంటే అనుమతించరు.

# సూపర్ సిక్సే ప్రధాన అస్త్రాలు

నిజామాబాద్: గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీల అమలు సాధ్యమేనా అని ప్రశ్నించిన విమర్శకుల నోళ్లు మూయిస్తూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ సర్కారు దూసుకుపోతోంది. ఇప్పటికే ఆరు హామీలలో 5 హామీలు అమలు చేసి ఆరవ కీలక హామీ అయిన రైతు రుణమాఫీపై తేదీని సైతం నిర్ణయించి ప్రకటించారు. దశాబ్దాల తన రాజకీయ ప్రయాణంలో ఎప్పుడూ విపక్ష పార్టీ ప్రతినిధిగా ఉన్న రేవంత్.. నేరుగా సీఎం కావటంతో ప్రభుత్వాన్ని ఎలా నడుపుతారో అనే అనుమానాలకు చెక్ పెడుతూ.. ఇచ్చిన 6 హామీల్లో ఐదింటిని నాలుగు నెలల్లోనే అమలు చేసి చూపించారు. సీఎం ధీమా చూసిన కాంగ్రెస్ నేతలు కూడా మిగిలిన ప్రతి హామీనీ ఎన్నికల కోడ్ తర్వాత అమలు చేసి తీరతామని ప్రజలకు చెబుతూ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో క్షేత్రస్థాయిలో తమ బలాన్ని పెంచే ప్రయత్నాల్లో ఉన్నారు.ఈ ఎంపీ ఎన్నికల్లో మహాలక్ష్మి ,గృహజ్యోతి వంటి పథకాల అమలు తమకు కలిసొస్తుందని కాంగ్రెస్ పార్టీ అంచనా వేస్తోంది. ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి అంశాలు కుల, మతాలకు అతీతంగా మహిళల మనసు గెలిచాయనీ, దీంతో ఈసారి వారి ఓట్లు తమకేననే అంతర్గత సర్వేలూ చెబుతున్నాయి. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టు, గొర్రెల పంపిణీ స్కాం, హెచ్ఎండీఏ అధికారుల అవినీతి, ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ స్కామ్‌లో కవిత అరెస్టు వంటి వాటి మూలంగా, బీఆర్ఎస్ ఓటు బ్యాంకుకు గండిపడటం ఖాయమని, అందులో చెప్పుకోదగ్గ మొత్తం తనవైపు మళ్లుతుందని హస్తం పార్టీ అంచనా వేస్తోంది. తాము వచ్చిన 3 నెలల్లో ఉద్యోగాల నోటిఫికేషన్లు, నియమాకాలు పూర్తైన ఉద్యోగాలకు సంబంధించిన నియమాక పత్రాలు అందించటంతో ఈసారి నిరుద్యోగుల ఓటూ తమకే మళ్లుతుందని, ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ శాఖ స్పెషల్ డ్రైవ్స్ వంటి కార్యక్రమాలు కూడా తమకు ప్లస్ అవుతాయని కాంగ్రెస్ భావిస్తోంది.నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడే వారికి గృహజ్యోతి స్కీమ్ కింద మాఫీ కోసం రూ. 2,418 కోట్లు కేటాయించింది కాంగ్రెస్ సర్కార్. ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ కోసం రూ. 22,500 కోట్లు కేటాయించి, ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో 3,500 చొప్పున మొత్తం నాలుగున్నర లక్షల ఇండ్లు ఇచ్చేలా ప్రణాళిక సిద్ధంచేసింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి నెలకు సుమారు రూ. 250 కోట్ల ఖర్చు అవుతుండగా, ఏడాదికి దాదాపు రూ. 1,500 కోట్లు అవుతోందని ఆర్టీసీ అంచనావేసింది. ఇందులో ఫిబ్రవరిలో రూ. 374 కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి అందజేసింది. మహాలక్ష్మి స్కీమ్‌లోని రూ. 500కే వంట గ్యాస్ సిలిండర్ కోసం మార్చి నెల అడ్వాన్సుగా రూ. 80 కోట్లను ఫిబ్రవరిలోనే ప్రభుత్వం విడుదల చేసింది. దీనికోసం ఏడాదికి దాదాపు 40 లక్షల మందికి రూ. 3,200 కోట్లు ఖర్చవుతుందని అంచనా. రైతు భరోసాకు ఒక సీజన్‌కు రూ. 9,650 కోట్ల చొప్పున రెండు సీజన్లకు కలిపి దాదాపు రూ. 19 వేల కోట్లు అవుతుందని అంచనా. వరి పంటకు క్వింటాల్‌కు రూ. 500 చొప్పున బోనస్‌గా ఒక్కో సీజన్‌కు సగటున కోటి టన్నులకు రూ. 5 వేల కోట్లు అవసరమని అంచనా వేశారు. 'ఆసరా' పేరుతో ఉన్న పింఛన్లను 'చేయూత' పేరుతో రూ. 4,000కు పెంచినందున ఏటా దాదాపు 18 వేల కోట్లు అవసరమని సర్కారు అంచనా వేసింది.ఇప్పటికే అమలవుతున్న హామీలతో ప్రజలు రేవంత్ సర్కార్ పట్ల సుముఖంగా ఉన్నారని సర్వేలు సూచిస్తున్నాయి. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచి డిసెంబరు 9, 2023 నుంచి అమల్లోకి తీసుకొచ్చారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం అదే రోజు అమల్లోకి వచ్చింది. ఫిబ్రవరి 27, 2024 నుంచి 200 యూనిట్ల (నెలకు) వరకు ఉచిత విద్యుత్, తెల్ల రేషను కార్డు ఉన్నవారికి రూ.500కే వంట గ్యాస్ పథకం అమలులోకి వచ్చాయి. సొంతిల్లు లేని పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కల్పించే స్కీమ్ మార్చి 11, 2024 నుంచి అమలవుతోంది.ప్రతి నెలా రూ. 2,500 చొప్పున మహాలక్ష్మి ఆర్థిక సాయం, రైతు భరోసా పేరుతో రైతులు, కౌలు రైతులకు ఏటా రూ. 15,000 పంట పెట్టుబడి సాయం, రైతు కూలీలకు సంవత్సరానికి రూ. 12,000 సాయం, వరి పంటకు క్వింటాల్‌కు రూ. 500 చొప్పున బోనస్ (ఎంఎస్పీకి అదనంగా), ఉద్యమకారుల కుటుంబాలకు 250 చ.గజాల చొప్పున ఇంటి స్థలాలు, ప్రస్తుతం ఉన్న రూ. 2,016 పింఛను (ఆసరా)ను 'చేయూత' పేరుతో నెలకు రూ. 4,000కు పెంపు, విద్యార్థులకు రూ. 5 లక్షల చొప్పున విద్యా భరోసా కార్డు, ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు వంటి పథకాలను ఈ ఎన్నికల కోడ్ అనంతరం మెదలుపెట్టేందుకు సిద్ధంగా ఉంది కాంగ్రెస్ సర్కార్.

# వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దు

జగిత్యాల: రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు సమయంలో ఎలాంటి ఇబ్బంధులు తలెత్తకుండా కొనుగోలు చేయాల్సింది పోయి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత -సురేష్ అన్నారు. జగిత్యాల రూరల్ మండల తాటిపెల్లి గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాలను జడ్పీ చైర్ పర్సన్,ఎన్నికల ఇంచార్జి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ లను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న తరుణంలో నీడ ఏర్పాటు చేయాలని త్రాగునీరు మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ బస్సు యాత్ర వల్లే ప్రభుత్వం దిగొచ్చి కేసీఆర్ రైతు బంధు నిధులనే ఈ ప్రభుత్వం విడుదల చేసింది కాని..కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన రైతు భరోసా నిధులు కాదని అన్నారు... రైతు బాంధావుడు కేసీఆర్ అని బిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలన కాలంలో రైతుల యొక్క సాధక బాధలు తెలిసిన వ్యక్తి కాబట్టి నేరుగా ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతుల నుంచి కొనుగోలు చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని అన్నారు... రైతులు పండించిన ధాన్యానికి బోనస్ ఇస్తానని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్త బోగస్ మాటలేనని అన్నారు రైతు వ్యతిరేకి కాంగ్రెస్ ప్రభుత్వం అని - ఇచ్చిన ఏ హామీని నేరవర్చని ప్రభుత్వ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతులకు రుణమాఫీ చేస్తానన్న సిఎం రేవంత్ రెడ్డి ఐదు నెలలు గడిచినా రుణమాఫీ కాలేదని అన్నారు... రైతులు పండించిన వడ్లను సకాలంలో కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాల ముకుందం, రైతుబంధు సమితి మండల కన్వీనర్ నక్క రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు నాడెం రత్నమాల శంకర్, నారాయణ,నాయకులు గంగారెడ్డి,గిరీష్, అంజన్న,గణేష్,అభి,రాజు తదితరులు ఉన్నారు...

# లౌకికవాదం ముసుగులో హిందుత్వాన్ని దూషిస్తే ఊరుకోము

**అద్దంకి దయాకర్ హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి**

**బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్**

జగిత్యాల: లౌకికవాదం ముసుగులో భావ ప్రకటన స్వేచ్ఛ పేరుతో ఎవరైనా హిందూ మతాన్ని, హిందూ ధర్మాన్ని, హిందూ దేవి దేవతలను దూషిస్తే ఊరుకునేది లేదని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ హెచ్చరించారు.మంగళవారం జిల్లాలోని పెగడపెల్లి మండల కేంద్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలో బీజేపీకి పెరుగుతున్న ఆధరణను చూసి జీర్ణించుకోలేక హిందూ సమాజాన్ని విడదీయడం కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్ర పన్నుతున్నాయని అందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన స్థాయిని మరిచి మైనార్టీ ప్రజల సంతుష్టీకరణ కోసం అయోధ్యలో ప్రాణ ప్రతిష్ట కాకముందే అయోధ్య రాముని అక్షింతలు అని రేషన్ బియ్యానికి పసుపు రాసి గ్రామాల్లో పంచారని బహిరంగ వేదికల ద్వారా విమర్శించడం ముఖ్య మంత్రికి హిందువుల పట్ల ఉన్న దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. కొమురం భీం జిల్లాలో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పాకిస్తాన్ ప్రేమికుడు రోహింగ్యాల నాయకుడు అద్దంకి దయాకర్ బిజెపి వాళ్లు మేము హిందువులం హిందువులం అంటున్నారు శ్రీరాముడు మీకేమైనా చిన్నయ్య అవుతాడా సీతమ్మ మీకేమైనా చిన్నమ్మ అవుతుందా మీరేమైనా రాముని వంశంలో పుట్టారా అంటూ చేసిన వ్యాఖ్యలు దేశములోని కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీశాయని అడ్డం దిడ్డం మాట్లాడిన అద్దంకి దయాకర్ హిందూ సమాజానికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పలు వేదికలపై అద్దంకి దయాకర్ జై సోనియమ్మ అంటూ సంభోదిస్తాడు మరి అలాంటప్పుడు సోనియాగాంధీ దయాకర్ కు ఏమైనా అమ్మ అవుతుందా లేదా రాజీవ్ గాంధీ తండ్రి అవుతాడా స్పష్టం చేయాలని ప్రశ్నించారు.సాక్షాత్తు ఒక ప్రధానమంత్రి వ్యక్తిగత జీవితం మీద మాట్లాడిన దయాకర్ అదే సోనియాగాంధీ వ్యక్తిగత జీవితం మీద వివాహానికంటే ముందు ఒక క్లబ్ డ్యాన్సర్ అని ఎందుకు మాట్లాడడం లేదన్నారు. మోడీ అమిత్ షా లను ఏక వచనంతో సంబోధిస్తూ రారా పోరా అని మాట్లాడడం చూస్తే కాంగ్రెస్ పార్టీ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోతుందని అభద్రత భావంతో ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మతప్రాతిపదికన దేశాన్ని మూడు ముక్కలు చేసి ముస్లింల కోసం ప్రత్యేక దేశం ఇచ్చి ఇవాళ ముస్లిం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం హిందూ ముస్లింల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల ఏ పార్టీ మతతత్వ పార్టీయో ప్రజలకు అర్థమవుతుందని అన్నారు. దేశాన్ని ముక్కలు చేయాలి ఆజాది కావాలంటూ నినదించి ఆత్మహత్య చేసుకున్న వేముల రోహిత్ పేరుమీద చట్టం చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ 370 ఆర్టికల్ పునరుద్ధరిస్తామని చెబుతున్న కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మరోసారి దేశ విభజనకు బీజం వేసినట్లు అవుతుందని అందుకే కాంగ్రెస్ భారత్ కోసం బిజెపి ఓటేయాలని కోరారు.దేశాన్ని ముక్కలు చేయాలన్న కన్నయ్య కుమార్ కు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే దేశద్రోహులకు శిక్షలు పడేలా చేసిన ఉజ్వల్ నిఖం కు బీజేపీ టికెట్ కేటాయించిందని అందుకే దేశ ద్రోహులకు దేశభక్తులకు మధ్య జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో దేశభక్తుల పార్టీ బీజేపీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని కోరారు...ఈ సమావేశంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పల్లె మోహన్ రెడ్డి, పెంట నరేందర్, నాయకులు మంద భీమయ్య, నలువాలా కరుణాకర్ రెడ్డి, పబ్బతి అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# భారీగా పెరుగుతున్న అద్దెలు

హైదరాబాద్: వేగవంతంగా పెరిగిపోతున్న నగరాలలో హైదరాబాద్ ఒకటి. నగరం నాలుగు దిశలలో డెవలప్ మెంట్ పరుగులు తీస్తోంది. ఇక్కడ అన్ని ప్రాంతాల వారూ ఉండదగిన వాతావరణం ఉండటం ప్లస్ పాయింట్. పెరిగిపోతున్న జనాభాకు అనుగుణంగా మెరుగైన రవాణా సౌకర్యాలు ఉండటం మరో ప్లస్ పాయింట్. అయితే ఎక్కడ నుంచే ఉద్యగోలు, వ్యాపారాల కోసం వలస వస్తుంటారు నగరానికి వచ్చీ రాగానే వాళ్లు ముందుగా సొంతింటి కన్నా అద్దె ఇల్లు అందుబాటు ల ఎక్కడ ఉంటుందా అని వెదుకుతారు. విద్యాసంస్థలు, ఉద్యోగ శిక్షణ సంస్థలు, సాఫ్ట్ వేర్ కంపెనీలు ఇబ్బడిముబ్బడిగా ఉండటంతో సమీప ప్రాంతాలలో అద్దెలు విపరీతంగా పెరిగిపోయాయి. గత నాలుగేళ్లలో గృహాల అద్దెలు గణనీయంగా పెరిగాయి. నెలవారీ సగటు అద్దెలు కొవిడ్ ముందుతో పోలిస్తే ఎనిమిది ప్రధాన నగరాల్లో 25 నుంచి 30 శాతం పెరిగాయని రియల్ ఎస్టేట్ టెక్ ప్లాట్‌ఫాం హౌసింగ్ .కామ్ తాజాగా ఇచ్చిన నివేదికలో వెల్లడించింది. హైదరాబాద్ మార్కెట్‌లో 25 శాతం పెరిగాయి. మూలధన విలువల పెరుగుదల కంటే నెలవారీ సగటు అద్దె వృద్ధి ఎక్కువగా ఉందని వెల్లడించింది. దేశీయ ఐటీ కంపెనీలు తమ ఉద్యోగులను తప్పనిసరిగా కార్యాలయానికి వచ్చి పనిచేయాల్సిందిగా ఆదేశించడంతో అద్దె ఇళ్లకు డిమాండ్ పెరిగింది. బహుళజాతి కంపెనీలు హైబ్రిడ్ మోడల్ అనుసరిస్తున్నప్పటికీ సిటీలో నివాసం అనివార్యంగా మారింది. దీంతో కొవిడ్ సమయంలో ఖాళీ అయిన నివాసాలన్నీ తిరిగి భర్తీ కావడమే కాదు.. గత రెండేళ్లలో కొత్త ఉద్యోగుల రాకతో డిమాండ్ పెరిగింది. ఇవన్నీ కూడా అద్దెల ధరలు పెరగడానికి దోహదం చేశాయి. స్థిరాస్తుల ధరలు పెరగడం కూడా: కొవిడ్ అనంతరం ఇళ్లు, భూముల ధరలు అమాంతం పెరిగాయి. ఆ తర్వాత కూడా పెరుగుదల స్థిరంగా కొనసాగింది. ఇంటిపై వ్యయం చేసేటప్పుడు వచ్చే అద్దెలు ఎంత అనేది కూడా చూస్తారు. దీని ఆధారంగానే కొందరు పెట్టుబడి పెడుతుంటారు. ఐటీ వంటి సేవా రంగం ఆధిపత్యం ఉన్న నగరాల్లోని కొన్ని కీలక ప్రాంతాల్లో అద్దెలు 30 శాతానికి మించి పెరిగాయి. ముస్ముందు ఇదే విధంగా రాబోయే రెండు మూడేళ్లలో సిద్ధమైన ఇళ్లు మార్కెట్లోకి ప్రవేశించే అవకాశం ఉన్నప్పటికీ అద్దె డిమాండ్ కొనసాగుతుందని ఈ రంగంలోని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇందులో నిరంతర వృద్ధి కారణంగా దీర్ఘకాలిక పెట్టుబడిదారులు ఆసక్తి కనబరుస్తున్నారని చెబుతున్నారు. ఇంటి అద్దెలు పెరగడానికి ఆర్థిక అంశాలు కూడా మరో కారణం. ఇల్లు కొనాలంటే డౌన్ పేమెంట్, నెలవారీ వాయిదా, నిర్వహణ తదితర ఖర్చులు భరించాల్సి ఉంటుంది. దీంతో చాలామందికి అద్దె ఇళ్లలో ఉండటమే మెరుగైన ఎంపికగా ఉంటుంది. ఆర్థికంగా కాస్త వెసులుబాటు ఉండాలనుకునేవారికి, ఇప్పుడిప్పుడే కెరీర్ ప్రారంభిస్తున్నవారికి ఇల్లు కొనడం కంటే అద్దె ఇంట్లో ఉండటమే మంచి ఆప్షన్ గా ఉంటోంది. దీంతో దేశంలో అద్దె ఇళ్లకు డిమాండ్ బాగా పెరిగింది.అద్దె మార్కెట్ పెరగడానికి మిలీనియల్ జనరేషన్ కూడా ఓ కీలక కారణం. మిలీనియల్స్ ఆస్తుల కంటే అనుభవాలకు ప్రాధాన్యత ఇస్తారు. దీంతో ఒక్కరే సొంతింట్లో ఉండటం కంటే స్నేహితులతో కలిసి అద్దె ఇంట్లో ఉండటానికే మొగ్గు చూపిస్తున్నారు. మారుతున్న జీవనశైలి, మిలీనియల్స్ కు పెరిగిన కొనుగోలు శక్తి కూడా దేశంలో అద్దె ఇళ్లకు డిమాండ్ పెరగడానికి కారణాలు. మొత్తానికి చూస్తే.. దేశంలో అద్దె ఇళ్లకు డిమాండ్ పెరగడానికి చాలా కారణాలు న్నాయి. వాటిలో సామాజిక, ఆర్థిక అంశాలతోపాటు జీవనశైలి మార్పులు కూడా ఉన్నాయి. పెరుగుతున్న పట్టణీకరణ, మారుతున్న యువతరం ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుంటే అద్దె ఇళ్ల డిమాండ్ భవిష్యత్తులోనూ కొనసాగే అవకాశం ఉంది. దీంతో అద్దె మార్కెట్ లో రియల్ పెట్టుబడిదారులకు మరిన్ని అవకాశాలు పెరుగుతాయి.

# పవర్ ఛాలెంజ్.. పక్కా ప్లాన్

హైదరాబాద్: ఎండలతో పగటి ఉష్ణోగ్రతలు తెలంగాణలో 46 డిగ్రీలకు చేరుకున్నాయి. దీంతో పంకాలు, ఏసీలు నిరవధికంగా వినియోగిస్తున్నారు. సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూసుకోవడంతో తెలంగాణలో విద్యుత్ డిమాండ్, వినియోగం రెట్టింపు స్థాయిలో పెరుగుతున్నట్టు అధికారులు చెబుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ఈ నెల 3న అత్యధికంగా 89.71 మిలియన్ యూనిట్ల వినియోగం నమోదైంది. గతేడాది సరిగ్గా అదే రోజు 58.34 మిలియన్ యూనిట్ల వినియోగంతో పోల్చుకుంటే ఇది చాలా ఎక్కువ. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 2న 228.50 మి.యూ. వినియోగం నమోదైంది. గతేడాది మే 2 (151.71 మి.యూ. )తో పోలిస్తే ఇది మరింత అదనం. ముందు ముందు హైదరాబాద్‌లో రోజువారీ వినియోగం 90 మిలియన్ యూనిట్లకు పెరిగినా ఆశ్చర్యపడనక్కర్లేదు. దాదాపు వర్షాలు పడేదాకా ఇదే పరిస్థితి. మే నెలాఖరు దాకా విద్యుత్ వినియోగం ఇదే తీరుగా ఉంటుందని అంచనా వేస్తున్నారు.ఈ సీజన్ ముగిసే వరకు ప్రతి 11 కేవీ ఫీడర్‌కు ఇన్‌ఛార్జిగా ఒక ఇంజినీర్‌ను నియమించామని అధికారులు చెబుతున్నారు. సంస్థ ప్రధాన కార్యాలయంలో, సర్కిల్, జోనల్ కార్యాలయాల్లో పని చేస్తున్న దాదాపు 300 మంది ఇంజినీర్లకు ఆపరేషన్ విధులు కేటాయించారు. సర్కిల్ కార్యాలయాల్లో పనిచేసే అకౌంటింగ్ సిబ్బందికి సైతం విధులు అప్పగించాలని ఆదేశించారు. వేసవి డిమాండ్ నేపథ్యంలో అదనంగా 4,353 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. మరో 250 ట్రాన్స్‌ఫార్మర్లను క్షేత్రస్థాయి కార్యాలయాల్లో అందుబాటులో ఉంచామని విద్యుత్ సంస్థ ప్రధాన అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం కొలువు తీరాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆయా రంగాలకు చెందిన అధికారులు, నిపుణులతో తొలి నెల రోజుల పాటు ప్రత్యేకంగా సమీక్షలు, సమావేశాలు నిర్వహించారు. రాబోయే రోజుల్లో విద్యుత్ డిమాండ్ ఎలా ఉంటుంది? వేసవి రోజుల్లో ఏమేరకు పెరుగుతుంది? రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన సామర్థ్యం, కొనుగోలు అంశాలపై సుధీర్ఘంగా చర్చలు జరిపారు. అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆ ఫలితాలే ఇప్పుడు ప్రజలకు అందుతున్నాయని అంటున్నారు అధికారులు.గత ఏడాది మే తొలివారంలో రాష్ట్ర విద్యుత్ వినియోగం సరాసరి 150 ఉంచి 160 మిలియన్ యూనిట్లుగా ఉండేది. ఇప్పుడు ఈ విద్యుత్ వినియోగం 225 నుంచి 230 మిలియన్ యూనిట్లు ఉంది. రాష్ట్ర స్థాపిత విద్యుత్ విద్యుత్ ఉత్పత్తి 100 మిలియన్ యూనిట్లు ఉంటే.. దాదాపుగా 150 మిలియన్ యూనిట్లను కొనుగోలు చేసి ప్రజలకు పవర్ కట్స్ లేకుండా విద్యుత్ ను సరఫరా చేసేందుకు ఉప ముఖ్యమంత్రి చర్యలు చేపట్టారు.తాత్కాలిక అవసరాల కోసం విద్యుత్ కొనుగోళ్లు చేపడుతున్నా.. భవిష్యత్ అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా విద్యుత్ ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచేందుకు తగు నిర్ణయాలను కూడా ఈ ప్రభుత్వం తీసుకుంది. ముఖ్యంగా ఆల్టర్నేటివ్ పవర్ తో పాటు, గ్రీన్, సోలార్ ఎనర్జీ దిశగా అడుగులు వేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇప్పటికు స్పష్టంగా చెప్పారు.

# సొంతూళ్లకు జనం

హైదరాబాద్: : ఎన్నికలకు మరో వారం రోజుల సమయం మాత్రమే ఉండడంతో నగర ప్రజలు తమ సొంతూళ్లకు పయనం అవుతున్నారు. పిల్లలకు వేసవి సెలవులు, ఇటు ఎన్నికలు ఉండడంతో వారం రోజుల ముందే ప్రజలు తమ సొంత గ్రామాలకు వెళుతున్నారు. ఈనెల 13న తెలంగాణలో లోక్ సభ ఎన్నికలకు పోలింగ్...... ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ జరగనున్న సంగతి తెలిసిందే. ఏపీకి చెందిన నగరవాసులకు హైదరాబాద్ తో పాటు తమ సొంత గ్రామాల్లో కూడా ఓటు హక్కు ఉండడంతో.. గ్రామాల్లో తమ ఉనికిని కాపాడుకోవడం కోసం అక్కడ కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తమ సొంత గ్రామాలకు వెళుతున్నారు. హైదరాబాద్ నుంచి ఏపీకి వెళ్లే ఆర్టీసీ బస్సులకు, రైళ్లకు భారీ డిమాండ్ పెరిగింది. హైదరాబాద్ నుంచి విశాఖ, తిరుపతి, కాకినాడ, గుంటూరు ప్రాంతాలకు వెళ్లే రెగ్యులర్ ట్రైన్స్ ఇప్పటికే రద్దీ పెరుగుతుంది. ఎండాకాలం కావడంతో ఏసీ కోచ్ లలో రిజర్వేషన్లు కూడా త్వరగా ముగుస్తున్నాయి. ఇటు దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినప్పటికీ... గడిచిన రెండు రోజుల్లో ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగిందని రైల్వే అధికారులు వెల్లడించారు. సాధారణంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి రోజుకు 1.85 లక్షలు రాకపోకలు సాగిస్తే..గత కొద్ది రోజులుగా ఆ సంఖ్య దాదాపు 3 లక్షలకు చేరిందని అధికారులు అంటున్నారు. అయితే ఈసారి సాఫ్ట్వేర్ ఉద్యోగులు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులు, వాచ్ మెన్లు, సెక్యూరిటీ గార్డులుగా పని చేసే లక్షలాది మంది ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆసక్తి చూపడం గమనార్హం. ఇదిలా ఉంటే హైదరాబాద్ లో స్థిరపడ్డ ఏపీ ప్రజలను తమ సొంతూళ్లకు తరలించేందుకు రాజకీయ పార్టీలు ప్రైవేట్ బస్సులను కూడా ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నాయట.హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సులకు సైతం భారీగా డిమాండ్ పెరిగింది. సుమారు 1500 ఆర్టీసీ బస్సులు ఏపీలోని వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రస్తుతం రద్దీని దృష్టిలో ఉంచుకొని అదనపు బస్సులను నడిపేందుకు ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఆలోచిస్తుంది. ఇటు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సైతం హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతా లకు వెళ్లే బస్సుల సంఖ్యను పెంచేందుకు యోచిస్తోంది. ఆర్టీసీ బస్సుల సంగతి ఇలా ఉంచితే...అటు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులకు సైతం విపరీతంగా డిమాండ్ పెరుగుతుంది. ఇదే అదునుగా ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు దండుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నా రట. ప్రైవేట్ బస్సులో బుకింగ్స్ కూడా పెరిగిపోయాయి. సాధారణం కంటే నగరంలో 1000ప్రైవేట్ బస్సులు అదనంగా ఏపీకి రాకపోకలు సాగిస్తున్నాయి. ముఖ్యంగా ప్రధాన రద్దీ ప్రాంతాలైన ఉప్పల్, ఎల్బీ నగర్, సికింద్రబాద్, నుంచి అధిక బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి.

# 3 కోట్ల మన్ననలు పొందిన యాప్

మెదక్: పంటలకు సోకే వివిధ రకాల తెగుళ్లను, క్రిమి కీటకాలాను గుర్తించడంలో, ఈ మొబైల్ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు అంటున్నారు.మూడు కోట్ల మంది రైతులు ఉపయోగిస్తున్న ఇప్పటివరకు 60 రకాల పంటలకు సంబంధించిన 10 కోట్ల ఫోటోలను ప్లాంటిక్స్ యాప్ లోకి అప్లోడ్ చేయగా, వాటిని విశ్లేషించి, సుమారుగా 700 రకాల తెగుళ్లను, క్రిమికీటకాలు ప్లాంటిక్స్ యాప్ గుర్తించందని శాస్త్రవేత్తలు తెలిపారు. సులువుగా అర్థం చేసుకోవడా నికి, వారి వారి భాషలోనే సమాచారం ఇచ్చేవిధంగా ఈ యాప్ ని అభివృ ద్ధి చేసారు ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు. ప్రపంచవ్యాప్తంగా, అత్యంత ప్రాచుర్యంలో ఉన్న 20 భాషల్లో ప్లాంటిక్స్ యాప్ తన సేవలను అందిస్తుంది. పదేండ్ల కింద తయారు చేసిన ఈ యాప్ యొక్క వాడకం ఇటీవల బాగా పెరిగింది. సామాన్య రైతులలో కూడా మొబైల్ ఫోన్ వాడకం బాగా పెరగడంతో రైతులు వ్యవసాయ విజ్ఞానాన్ని మొబైల్ ద్వారా తెలుసుకుంటు న్నారనే దానికి నిదర్శనం ఈ మార్పు.ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ సహాయంతో, ఈ మొక్కకు, ఆ తెగులును, క్రిమికీటకాలు ఎలాంటి మందులు వాడాలని ప్లాంటిక్స్ యాప్ రైతులకు సూచిస్తుందని ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు తెలిపారు. టెక్నాలజీ ని ఉపయోగిస్తూ రైతులకు యాజమాన్య పద్ధతుల పైన సులువుగా సలహాలాలు ఇవ్వటమే ఇక్రిశాట్ లక్ష్మని, ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ జాక్వెలిన్ డి ఆరోస్ హ్యూస్ తెలిపారు.టెక్నాలజీ వినియోగం రోజు రోజుకు పెరుగుతున్న సమయంలో,రైతులు అందరు కూడా ఇప్పుడు మొబైల్ ఫోన్ వాడుతున్నారని, దానివలన ప్లాంటిక్స్ వినియోగం పెరిగిందని ఆమె తెలిపారు. ప్లాంటిక్స్ వల్ల ఉపయోగం ఉండటం వలెనే, రైతులు ఆ మొబైల్ యాప్ ని విరివిగా వాడుతున్నారని ఆమె అన్నారు. రైతులకు ఇప్పుడు ప్లాంటిక్స్ తో అందించే సేవలను కూడా పెంచాలని ఆ సంస్థ యోచిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా, మారుమూల గ్రామాల్లో కూడా చిన్న చిన్న కమతాల్లో పంటలు పండిస్తున్న రైతులు కూడా ఈ యాప్ ద్వారా లబ్ది పొందుతున్నారని ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ తెలిపారు. ఆఫీసర్ ప్లాంటిక్స్ యాప్ సిమోన్ స్ట్రే మాట్లాడుతూ ప్లాంటిక్స్ ప్రయాణంలో ఎందరో పాత్ర ఉన్నదని అయన కొనియాడారు. పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, తాము ఆ యాప్‌ని రైతులకు మరింత ఉపయోగపడే విధంగా ముందడుగు వేస్తున్నామని అయన ప్రకటించారు.రాబోయే రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా పేరెన్నిక గల సంస్థలతో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నామని సిమోన్ తెలిపారు.

## దానం కు మాలల మద్దతు

హైదరాబాద్: దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు, రాజ్యాంగ రక్షణకోసం తమ మద్దతు కాంగ్రెస్ పార్టీకి, దానం నాగేందర్ కు ఇస్తున్నట్లు మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జీ. చెన్నయ్య స్పష్టం చేశారు. సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ కు మద్దతుగా న్యూ బోయిగూడలో మాల ప్రజా సంఘాల జేఏసీ నాయకులతో కలిసి చెన్నయ్య ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం మీడియా సమావేశంలో చెన్నయ్య మాట్లాడుతూ బీజేపీ మతతత్వ, కులతత్వ పార్టీ అని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నిస్తున్న, రిజర్వేషన్ లకు వ్యతిరేకంగా పని చేస్తున్న బీజేపీ ని గద్దె దించడమే ధ్యేయంగా పని చేయనున్నట్లు తెలిపారు. 10ఏళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ కూడా దళిత బహుజనుల కోసం చేసిందేమీ లేదని వెల్లడించారు..

## ఎండిపోతున్న చేపలు

రంగారెడ్డి: తెలంగాణలో ఎండలు హడలెత్తిస్తున్నాయి. నానాటికీ రికార్డు స్థాయిలో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే భానుడు భగభగలు ప్రారంభమవుతున్నాయి. గరిష్ఠ ఉష్ణోగ్రతలతో జనాలు బయటికి రావటానికే వణికిపోతున్నారు. మరోవైపు మాడు పగిలే ఎండలతో జనాలు పిట్టల్లా రాలిపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక్కరోజులోనే 19 మంది వడదెబ్బలో ప్రాణాలు పోగొట్టుకున్నారు. మనుషులతో పాటు మూగజీవాలు కూడా మృత్యువాత పడుతున్నాయి. తాజాగా ఎండ ధాటికి తాళలేక రంగారెడ్డి జిల్లా మంచాల మండలం చిత్తాపూర్ గ్రామంలోని చెరువులో సుమారు రెండు టన్నుల చేపలు మృత్యువాత పడ్డాయి. ఎండ వేడిమికి చెరువుల్లోని నీరు సలసల కాగిపోతుంది. గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు అమాంతం పెరిగిపోతుండటంతో చెరువులో చేపలు మృత్యువాత పడుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా రెండు టన్నుల చేపలు మృత్యువాత పడ్డాయి. ఈ చెరువుపై ఆధారపడి 200 కుటుంబాలు జీవనం సాగిస్తున్నామని, చేపలను బతికించుకోవడం కోసం నీటి కొరత ఉన్నప్పటికీ కష్టపడి నీటి వనరు ఏర్పాటు చేశామని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. అయినా లాభం లేకపోయిందని మత్స్యకారులు బోరుమంటున్నారు. ఎంత తీవ్రత వల్ల ఒకేసారి 2 టన్నుల చేపలు చనిపోవడంతో భారీ నష్టం వచ్చిందని వాపోయారు. మిగిలిన చేపలను రక్షించుకునేందుకు బోరు మోటారు సహాయంతో చెరువులోకి నీటిని వదులుతున్నామని అన్నారు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని బాధిత మత్స్యకారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఐదు రోజులు వానలే..వానలు

హైదరాబాద్: ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 47 డిగ్రీల వరకు టెంపరేచర్స్ నమోదవుతున్నాయి. ఎండవేడిమి, ఉక్కపోతలతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇంట్లో నుంచి కాలు బయటపెట్టాలంటేనే జంకుతున్నారు. రానున్న రోజుల్లో ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉందంటున్నారు వాతావరణ శాఖ అధికారులు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు ఓ వైపు ఎండలతో అల్లాడిపోతుంటే మరో వైపు వడగాల్పులు బెంబేలెత్తిస్తున్నాయి. వడగాల్పుల తీవ్రతకు జనాలు పిట్టల్లా రాలిపోతున్నారు. ఈక్రమంలో మండుటెండల్లో వాతావరణ శాఖ ప్రజలకు చల్లని కబురును అందించింది. తెలంగాణ రాష్ట్రంలో 5 రోజులు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఎండలతో సతమతవుతున్న ప్రజలకు ఉపశమనం లభించనుంది. రాగల ఐదురోజులు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. సోమవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశాలున్నాయని ప్రకటించింది. సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. కొత్తగూడెం, ఖమ్మం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. బుధవారం నుంచి గురువారం వరకు పలు చోట్ల భారీ, మరికొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వర్షాల రాకతో ప్రజలకు మండే ఎండల నుంచి రిలీఫ్ కలుగనున్నది.

## ఎస్.ఆర్ నగర్ లో హాస్టల్ నిర్వాహకుల దాడి

హైదరాబాద్: తల్లిని దూషించావెందుకని ప్రశ్నించిన యువకుడి పై హాస్టల్ నిర్వాహకులు మూక్కుమ్మడిగా దాడికి పాల్పడిన ఘటన ఎస్.ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితులు, పోలీసుల కథనం ప్రకారం. పల్నాడు జిల్లా పెదకూరపాడుకు చెందిన సయ్యద్ అసిఫ్ బీకెట్ పూర్తి చేసుకుని నగరానికి వచ్చి ఎస్.ఆర్ నగర్ లోని శ్రీ బాలాజీ బాయిస్ హాస్టల్ ఉంటూ కంప్యూటర్ కోర్సు నెర్చుకుంటున్నాడు. కాగా ఆదివారం తనను కలిసేందుకు తన స్వగ్రామం నుంచి స్నేహితుడైన జహీర్ అనే ప్రైవేటు ఉద్యోగి వచ్చాడు. హాస్టల్లోని వాష్ రూమ్ లో జహీర్ ముఖం కడుకున్నాడు. స్నేహితులు ఆసిఫ్, జహీర్లు హాస్టల్ నుంచి బయటకు వస్తుండగా హాస్టల్ నిర్వాహకుడు లోపలికి ఎందుకు తీసుకుని వచ్చావ్ అంటూ వాగ్వివాదానికి దిగి హాస్టల్ నిర్వాహకుడు దుర్బాషలాడి తల్లి పేరుతో తీవ్ర పదజాలంతో దూషించాడు. తన తల్లిని ఎందుకు తిట్టావని ఆసిఫ్ వారిని ప్రశ్నించాడు. ఆవేశానికి లోనైన హాస్టల్ నిర్వాహకుడు, అతని కుటుంబీకులు మూకుమ్మడిగా ఆసీఫ్ పై దాడికి పాల్పడ్డారు. నడి రోడ్డు పై అందరి ముందు యుకుడ్ని పట్టుకుని చితకబాదుతుంటే అక్కడ స్థానికులు భయభ్రాంతులకు గురైయ్యారు. అక్కడ నుంచి తప్పించుకున్న ఆసిఫ్ ఎస్.ఆర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఖాదితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అభ్యర్థుల కన్నా పార్టీల ప్రభావమే మిన్న

### రాజకీయ పార్టీల దిగ్గజాలతోనే అభ్యర్థుల భవితవ్యం

### ఎవరికి వారే గెలుపు అంచనాలు.. గెలుపు విశ్వాసాలతో అభ్యర్థులు

### భువనగిరి లోక్ సభ నియోజకవర్గం ముఖ చిత్రం

భువనగిరి లోక్ సభ స్థానం ఏర్పడిన తర్వాత 2009లో మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ నుంచి రాజగోపాల్ రెడ్డి 2014లో అప్పటి టీఆర్ఎస్ బూర నర్సయ్య గౌడ్ 2019లో కాంగ్రెస్ పార్టీ నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రాతినిధ్యం వహించారు. 2009 2019లో కోమటిరెడ్డి బ్రదర్స్ విజయం సాధించడంతో భువనగిరి పార్లమెంటరీ ఈసారి ఎన్నికల్లో గెలుపు భుజాన వేసుకున్నారు. అప్పటికి ఇప్పటికీ పరిస్థితులను పరిశీలిస్తే ప్రస్తుత । కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలో అంతగా పరిచయం లేని వ్యక్తి అని ప్రచారం జోరుగా ఉంది. ఇతర పార్టీల నుంచి బీసీ అభ్యర్థులు బరిలో ఉండటం కొంత కాంగ్రెస్ కు కష్ట కాలమే అంటున్నారు. ముఖ్యమైన విషయము గత నాలుగు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది అదే ప్రభావం ప్రస్తుత పరిస్థితిలో పనిచేస్తుందని విశ్వాసం తో నాయకులు ఉన్నారనేది తెలుస్తుంది. నిజానికి మొన్నది అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం మీద ఉన్న పూర్తి వ్యతిరేకత మాత్రమే కాంగ్రెస్ అనుకూలించింది అనే ఒక వాదన వినిపిస్తుంది. అదే నమ్మకంతో ఉంటే కాంగ్రెస్ కు కష్టకాలమే అంటున్నారు. పార్లమెంటరీ ఏర్పడిన తర్వాత 2009 2019లో రెండుసార్లు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించడంతో కాంగ్రెస్ అనుకూలత దానికి తోడు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిన గెలిపించే బాధ్యత కోమటిరెడ్డి బ్రదర్స్ భుజాన వేసుకోవడం పార్లమెంటరీ 5000 ఏడు నియోజకవర్గాల్లో భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి నకిరేకల్, మునుగోడు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం ఉండగా ఒక జనగామ మాత్రమే ఓఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గెలుపు సునాయాసం జనే అంచనాలు వేస్తున్నప్పటికీ బీసీ సామాజిక వర్గాలు కొంత చైతన్యవంతమై ఉన్నటువంటి పరిస్థితులు స్థానికంగా ప్రజల్లో ఎక్కువ సంబంధాలు ఉన్న నాయకుడికి టికెట్ ఇచ్చినట్లయితే బాగుండేది అనే అభిప్రాయం సైతం ఉంది. కాంగ్రెస్ గ్రశేణి నాయకుల ఆలోచన మేము ఎవరిని పెట్టినా గెలిపించుకోగలమనే ధీమా కు వ్యతిరేకమైన ప్రచారం సాగుతుంది. ముఖ్యంగా ఎస్సీలు ఎస్టీలు బీసీలు కొత్త ఆలోచనలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రకటించిన తర్వాత ఎంతసేపు ఎమ్మెల్యేల । మొదటి శ్రేణి నాయకులు చుట్టూ ప్రదక్షిణాలతో కాలం గడిపారని ఎన్నికల సన్న హక సమావేశం వినిపించిన కార్యకర్తల అభిప్రాయం. ప్రస్తుత పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని వాదన వినిపిస్తుంది కాంగ్రెస్ పార్టీకి ప్రతికూలమైన పరిస్థితులు ఆలోచిస్తే ప్రధానంగా నియోజకవర్గానికి అంతగా పరిచయం లేదు అనే ప్రచారం ప్రభావం చూపుతుంది ఒకటి రెండోవిషయానికి వచ్చేస్తే కొంతమంది రైతులలో నిరాశ తట్టి లేపుతుంది రైతుబంధు విషయంలోనూ కొన్ని అంశాలు పాటంగానే విమర్శలకు అవకాశం కనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీలోనే కొంత అసంతృప్తి కూడా వ్యక్తం అవుతుంది గత పది సంవత్సరాలుగా పార్టీని అంటిపెట్టుకొని కష్టకాలంలో పని వేసిన నాయకులు కార్యకర్తలను అధికారం వచ్చిన తర్వాత కూడా పట్టించుకోవడం లేదు అనే ఆవేదన వ్యక్తం అవుతుంది. ఎన్నికల సమయంలోనే మమ్మల్ని గుర్తిస్తూ కార్యక్రమాలకు ఆహ్వానిస్తున్నారు. తప్పు మా స్థితిగతులు పరిస్థితులపై ఆలోచించడం లేదని విమర్శనాస్త్రాలు సైతం వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవాలంటే గ్రామీణ ప్రాంత ప్రజల మనసులోకి వెళ్లాల్సిన అవసరం ఉందని క్రమించాల్సిన అవసరం ఉంది దానికి తోడు పార్టీలోని అన్ని వర్గాల అనుభవిజ్ఞనైనట్టి నాయకులను కలుపుకొని పోయినట్లయితే పరిస్థితులు అనుకూలించే అవకాశాలు లేకపోలేదు అంటున్నారు. ఎమ్మెల్యేల మీదనే ఆధారపడటం వల్ల ఎమ్మెల్యేలతో కన్నా ద్వితీయ తృతీయ శ్రేణి కార్యకర్తలు నాయకులు ప్రజా సంబంధాలు దగ్గరగా ఉంటాయనేది ఒక బలమైన ప్రచారం దీనికి తోడు వారి నుంచి కాకుండా ఎమ్మెల్యేల మీదనే ఆధారపడితే ఎమ్మెల్యేలు గెలిచిన తర్వాత ప్రస్తుతానికి కొంతమందిని దగ్గరగా కొంతమందికి దూరంగా పెట్టిన పరిస్థితులు ఇబ్బందికరంగా మారవచ్చు అంటున్నారు. బిజెపి అభ్యర్థి ప్రధాన ప్రత్యర్థి బలమైన పోటీ ఇచ్చే అవకాశం ఉంటుంది. కేంద్రంలో అధికారంలో ఉండటం 2014లో ఎంపీగా పోటీ చేసిన అనుభవం, తెలంగాణ రాష్ట్ర సమితి నుంచి ఘనవిజయం సాధించిన బూర సర్సయ్య గౌడ్ బరిలో ఉండటం వల్ల ఆయనకు గౌడ సామాజిక వర్గం నియోజకవర్గంలో బలమైన ఓటు బ్యాంకు దానికి తోడు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సత్సంబంధాలు తమదైన తరహాలో పట్టు ఉంది అనే ప్రచారం ఉంది. ఇప్పటికీ ప్రచారంలో నియోజకవర్గం ప్రజలపై సత్సంబంధాలు కలిగి ఉన్నాయి. నియోజకవర్గ స్థితిగతులు ఓటు బ్యాంకు తీరుపై పూర్తి అవగాహన ఆలోచన నుండి తనదైన వ్యూహరచన ప్రణాళికతో జనంలో చొచ్చుకపోయే ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు అందులో భాగంగా ప్రధాన పట్టణాలలో ప్రముఖులు ఉద్యోగులు వ్యాపారులు చోటా మోటా నాయకులు మార్నింగ్ వాక్కు కార్యక్రమంలో వారితో సమావేశమై పార్టీలకతీతంగా నన్ను గెలిపించాలంటూ ప్రాదయపడుతున్న తీరుపై స్పందన వస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే నియోజకవర్గం ముత్తం ఒక దప్పా చుట్టుముట్టారు. తనదైన ప్రచార కార్యక్రమంలో బిజీగా ఉన్నారు. కేంద్రంలో తమ ప్రభుత్వం 400 సీట్లు సాధించి రాజ్యాంగాన్ని మారుస్తానని ప్రకటనలు ఇస్తున్నప్పటికీ ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలు మద్దతు కూడగట్టుకుంటూ ప్రచారం చేయటం ఆలోచించదగ్గ విషయమేఅంటున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ కురువు సామాజిక వర్గాలు చెందిన అభ్యర్థి ఒక్క ఇబ్రహీం పట్టణం అసెంబ్లీ నియోజకవర్గం తప్ప అంతగా ప్రచారం లేదు అనేది ఒకటి రెండో విషయానికి వచ్చేసి ఓడిపోయిన అటువంటి శాసనసభ్యులు ఏదో మొక్కుబడిగా పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తున్నారని వినిపిస్తున్న ప్రచారం. కార్యక్రమాలు అప్పుడు మాత్రమే కనపడుతుంది అతనికి అందుబాటులో లేరనేది వినిపిస్తుంది. ద్వితీయ తృతీయ శ్రేణి నాయకత్వంతో కలుపుకొని ప్రచారానికి చేస్తున్నారనేది అంతగా ప్రభావం చూపదు. లేదంటున్నారు. ఇప్పటివరకి బీఆర్ఎస్ ఓటమి నుంచి తేరుకోలేదని పార్టీలో ఉన్న ప్రధానమైన నాయకులు దానికి తోడు స్థానికంగా ఉన్న ప్రజాప్రతితులు కాంగ్రెస్ పార్టీకి వలసలు పోవడం కొంత ఇబ్బందికరంగా ఉండే అవకాశాలు లేకపోలేదు ఈ విషయంతో చూస్తే టిఆర్ఎస్ పరిస్థితి అనుకూలంగా మలుచుకోవడానికి శ్రమించాల్సిందే కంటున్నారు జనగామ మాత్రమే టీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్నారు మిగతా జరు నియోజకవర్గాలలో పార్టీ పరిస్థితులు అంతంత మాత్రమే అని ఉన్నాయని అంటున్నారు. సిపిఎం అభ్యర్థి భువనగిరి పార్లమెంటరీ పరిధిలో పేరు నియోజకవర్గాలలో గతంలో సిపిఎం ప్రాతినిధ్యం వహించిన జనగామ తుంగతుర్తి నకరికల్లు ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలలో బలమైన క్యారర్ ఉంది అనేది ఒక ఆలోచన వినిపిస్తుంది. మరోవైపు భువనగిరి అలేరు అసెంబ్లీ నియోజకవర్గాలలో చెప్పుకోదక్క ఓటు బ్యాంకు సిపిఎం ఓటు బ్యాంకు ఉంది దీనికి తోడు కొంత ఓటు బ్యాంకు ను ప్రజల్లో మలుపుకోగలిగితే ప్రధాన పార్టీల సవాల్ చేయగల పరిస్థితి ఏర్పడనుందంటున్నారు. చతుర్ముఖ వ్యూహంలో ప్రధానమైన పోటీ కాంగ్రెస్ బిజెపి ఈమధ్య కనపడుతున్న సిపిఎం, బిఆర్ఎస్ కూడా తక్కువేమి లేదని ప్రచారం సైతం ఉంది. ఎది ఏమైనప్పటికీ తీరా ఎన్నికల సమయం దగ్గరికి వచ్చేసరికి కల్ల పరిస్థితులు తారు మారైన కాంగ్రెస్ నాయకులు కలిసికట్టుగా బయటికి రాకపోతే కష్టకాలం తప్పడనేది ఒక వాదన ఎంతసేపు మాటలతోటి బతి విశ్వాసంతోటి కాలం గడపడం ఇబ్బందికి తప్ప అంటున్నారు బలమైన ఓటు బ్యాంకు కలిగినటువంటి ఎస్సీ, బిసి సామాజిక వర్గాలు ఆలోచన దిగాల్సిన అవసరం అంటున్నారు

# విజన్ చెప్పండి... డివిజన్ వద్దు

హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్నికల ప్రచారం కోసం తెలంగాణకు వస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి బీ?ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక సూచనలు చేశారు. పవిత్రమైన ఈ నేలపై విషం చిమ్మవద్దని.. దశాబ్దకాలంలో ఏం చేశారో విషయం చెప్పి ఓట్లడగాలని సలహా ఇచ్చారు. ప్రధానిగా పదేళ్లు గడిచినా తెలంగాణ ప్రధాన హామీలను ఎందుకు మరిచారో చెప్పాలన్నారు. ఒక్క తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుకు ఎందుకు జాతీయ హోదా ఇవ్వలేదో చెప్పాలన్నారు. తెలంగాణ యువతకు ఉపాధినిచ్చే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి ఎందుకు పాతరేశారో?.. తెలంగాణ ఏజెన్సీ బిడ్డలకు బతుకు దెరువునిచ్చే బయ్యారం స్టీలు ఫ్యాక్టరీని ఎందుకు బొందపెట్టారో చెప్పాలన్నారు. మా నవతరానికి కొండంత భరోసానిచ్చే.. ఐటీఐఆర్ ప్రాజెక్టును ఎందుకు ఆగం చేశారో ప్రజలకు చెప్పాలని సలహా ఇచ్చారు. తమ పిల్లల బంగారు భవితపై ఆశలు పెట్టుకున్న.. లక్షలాది తల్లిదండ్రుల ఆశయంపై ఎందుకు నీళ్లు జల్లారో చెప్పాలన్నారు. తెలంగాణకు ఒక్క నవోదయ, ఒక్క మెడికల్ కాలేజీ.. ఒక్క నర్సింగ్ కళాశాల, ఒక్క ఐఐటీ, ఒక్క ట్రిపుల్ ఐటీ.. ఒక్క ఐఐఎం, ఒక్క ఐసర్, ఒక్క ఎన్.ఐ.డీ. ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని.. సాగునీటి ప్రాజెక్టులను కేంద్రం గుప్పిట్లో పెట్టుకుని.. మా రైతులపై ఎందుకు పెత్తనం చేస్తున్నారో చెప్పాలన్నారు. లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండినా 200కు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నా.. కాంగ్రెస్ సర్కారు పాపానికి నేతన్నలు బలైపోతు న్నా.. తెలంగాణ వైపు ఎందుకు కన్నెత్తి చూడలేదో ప్రజలకు చెప్పాలన్నారు. చేనేత రంగంపై జీఎస్టీ వేసి.. మగ్గానికి ఎందుకు మరణశాసనం రాశారో చెప్పాలన్నారు. తెలంగాణకు కష్టపడి తెచ్చుకున్న పరిశ్రమలను.. బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఎందుకు తన్నుకుపోతున్నారో చెప్పాలన్నారు. మండిపో తున్న నిత్యవసర ధరలను ఎందుకు అదుపు చేయలేకపోయారు . ముడి చమురు ధరలు తగ్గినా.. మోడీ హయాంలో ధరలు ఎందుకు తగ్గలేదో చెప్పాలన్నారు. భావోద్వేగాలు రెచ్చగొట్టడం కాదు.. మీరిచ్చిన 2 కోట్ల ఉద్యోగాల హామీ ఏమైంది.. సబ్ కా సాత్, అచ్చే దిన్ లాంటి నినాదాలు..ఎందుకు విధానాలుగా మారలేద న్నారు. మీ పాలనలో పదేళ్లు గడిచినా..ఇంకా ఉచిత రేషన్ పథకం కింద.. 80 కోట్ల పేదలు ఎలా ఉన్నారని ప్రశ్నించారు. అవినీతిపరులకు మీ పార్టీలో ఆశ్రయ మిచ్చి.. రాజకీయ ప్రత్యర్థులపై దర్యాప్తు సంస్థలను.. ఎందుకు ప్రయోగిస్తున్నారో చెప్పాలన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారు రాసిన భారత రాజ్యాంగంపై ప్రజల సాక్షిగా ప్రమాణం చేసి అదే రాజ్యాంగాన్ని అందరి కళ్లముందే కాలరాయవద్దని సూచించారు. దేశ ప్రధాన మంత్రిగా.. ప్రధాన సమస్యలను పరిష్కరించ కుండా.. ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నాలు చేయవద్దని సూచించారు. దేశం కోసం ఏదైనా "విజన్" ఉంటే చెప్పండి.. కానీ..దయచేసి సమాజంలో "డివిజన్"మాత్రం సృష్టించకండని సలహా ఇచ్చారు. రెచ్చగొట్టే రాజకీయాలకు.ఇక్కడ ఓట్లు పడవని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ లో మల్లారెడ్డి కోవర్టులు



హైదరాబాద్, మే 8: మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఏం మాట్లాడినా సంచలనమే. తాజాగా ఆయన పార్టీ సమావేశంలో అంతర్గతంగా మాట్లాడుతున్న ఓ వీడియో వైరల్ అయింది. మేడ్చల్ జిల్లా లో పార్టీ మారిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లను తానే కాంగ్రెస్ లోకి పంపించానని అందులో చెప్పుకున్నారు. వాళ్లంతా తన మనుషులేనని... కోవర్టులుగా పని చేసేందుకే తాను కాంగ్రెస్ లోకి పంపానని ఆయన వీడియోలో చెప్పుకొచ్చారు. వాళ్ళంతా కాంగ్రెస్ లో ఉన్నప్పటికీ బీఆర్ఎస్ కోసమే పనిచేస్తారని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత వారంతా మళ్లీ బీఆర్ఎస్ లో చేరతారన్నారు. కాంగ్రెస్‌లో ఉంటూ పార్టీలో జరిగే పరిణామాలను ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని కార్పొరేటర్లతో చెప్పానని అన్నారు. అయితే తాము కాంగ్రెస్‌లో ఉండలేకపోతున్నామని కార్పొరేటర్లు చెబుతున్నారని మల్లారెడ్డి అన్నారు. హస్తం పార్టీలోని సీనియర్ నేతలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు వారు ప్రతి రోజూ తనకు ఫోన్లు చేస్తున్నారని మల్లారెడ్డి పేర్కొన్నారు. మల్లారెడ్డి వ్యాఖ్యల వీడియో వైరల్ అయింది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిన తర్వాత స్థానిక సంస్థలకు చెందిన బీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ లో చేరిపోయారు. మేడ్చల్ జిల్లాకు చెందిన వారు జీహెచ్ఎంసీకి చెందిన కార్పొరేటర్లు, మున్సిపాలిటీలకు చెందిన కౌన్సిలర్లు, నేతలు కాంగ్రెస్ లో చేరుతున్నారు. మేడ్చల్ నుంచి చాలా మంది కాంగ్రెస్ లో చేరినా ఆపలేదని ఆయనపై పార్టీ హైకమాండ్ గుర్రుగా ఉందన్న ప్రచారం జరుగుతోంది. ఓ సందర్భంలో మల్లారెడ్డి కూడా బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పి కాంగ్రెస్ లో చేరుతారన్న ప్రచారం జరిగింది. బెంగళూరు వెళ్లి డీకే శివకుమార్ తోనూ చర్చించారు. అయితే తన కుమారుడికి ఎంపీ టిక్కెట్ అడిగినట్లుగా చెబుతున్నారు. కానీ కాంగ్రెస్ ఆసక్తి చూపకపోవడంతో చేరిక ఆగిపోయిందని చెబుతున్నారు. మరో వైపు ఆయన బీజేపీ నేతల్ని కూడా మచ్చిక చేసుకుంటూ ఉంటారు. ఆఫ్ ది రికార్డ్ తాను బీఆర్ఎస్ లో ఉంబోనని కాంగ్రెస్ లేకపోతే బీజేపీలో చేరుతానని చెబుతూ ఉంటారు. కానీ మళ్లీ బీఆర్ఎస్ లో హడావుడి చేస్తూంటారు. ఇటీవల మల్కాజిగిరి ఎంపీగా బీజేపీ తరపున పోటీ చేస్తున్న ఈటల రాజేందర్ ను కలిసి మీదే గెలుపని ప్రకటించారు. ఈ విషయం వివాదాస్పదమయింది. మామూలుగా అన్నానని ఈటల కూడా బీఆర్ఎస్ లలోనే పెరిగారని ఆయన చెప్పుకొచ్చారు. అనేక రకాల వ్యాపారాలు ఉన్న మల్లారెడ్డి తీవ్రమైన ఒత్తిడిపరిస్థితుల్లో ఉన్నారని చెబుతున్నారు. ఆయన వ్యాపారాలకు .. పదవులు అడ్డం వస్తున్నాయి. రాజీనామా చేయలేరు.. అలాగని అధికార పార్టీతో ఇబ్బందులు లేకుండా రాజకీయం చేయలేరు. ఈ క్రమంలో ఆయన ఎవరు ఎదురుపడితే వాళ్లకు మద్దతు ప్రకటిస్తున్నారన్న సెటైర్లు వినిపిస్తున్నాయి

# మళ్లీ తెలంగాణలో రాజకార్ల పాలన

### 4నెలల్లో 4దిక్కుల దాడులు పెరిగాయి

### ఎస్టీ యువకుడిపై పాతబస్తీ మూక దాడిపై అందెల శ్రీరాములు ఆగ్రహం

### నిమ్స్ ఆస్పత్రిలో బాధితుడికి పరామర్శ

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4 నెలల్లోనే తెలంగాణ వ్యాప్తంగా ఓ వర్గం హిందూవులపై దాడులకు దిగుతున్నారని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్న బీఎన్ రెడ్డి సాగర్ కాంప్లెక్స్ వద్ద పండ్లు అమ్మే పాతబస్తీకి చెందిన గంజాయి మూక దాడిలో తీవ్రంగా గాయపడిన గుర్రంగూడకు చెందిన సబావత్ రాజు నాయక్ ను నిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీరాములు అందెల మాట్లాడుతూ... మూకదాడిని తీవ్రంగా ఖండించారు. ఓ వర్గం ఆటవిక చర్యలకు పాల్పడుతున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం శాంతిభద్రతలను కాపాడటం లేదని ఆరోపించారు. దేశంలో కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో మతోన్మాదులు రెచ్చిపోతున్నారని.... అందుకు నిదర్శనమే మొన్న కర్ణాటకలో విద్యార్థిని హత్య అన్నారు. రేవంత్ బాబా వచ్చాక... ఉప్పల్ చంగిచర్లలో హోలీ వేడుకల్లో దేవుడి పాటలు పెట్టుకున్న మహిళలు, గర్భిణులు, చిన్నారులపై మైనార్టీ వర్గం చేసిన దాడులను అందెల శ్రీరాములు గుర్తు చేశారు. మంచిర్యాలలో హనుమాన్ మాలధరణలో ఉన్న చిన్నారిని బడిలోకి రాన్నివ్వలేదన్నారు. ఇలా కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చాక నాటి బీఆర్ఎస్, రాజకార్ల పాలనను కొనసాగిస్తున్నాయని మండిపడ్డారు. హిందూవులతా తిరగబడి అల్లరి మూకలను తరమికొడతామని హెచ్చరించారు శ్రీరాములు యాదవ్. బాధిత రాజు కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులను ఓదార్చారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు అందెల. ప్రభుత్వం రాజు కుటుంబానికి ఆర్థిక సహాయం, ఆస్పత్రి ఖర్చులు భరించాలని శ్రీరాములు యాదవ్ డిమాండ్చేశారు. నిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించిన వారిలో బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి, గుర్రంగూడ కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి సహా బాధితుడి బంధువులు ఉన్నారు.

# 'యూవీ అందర్నీ భయపెడతాడు'.. 'రోహిత్ ఇంగ్లీష్‌లో పూర్'

ఇంటర్నెట్ డెస్క్: టీమ్ఇండియా తొలిసారి టీ20 వరల్డ్ కప్ (2007) నెగ్గిన జట్టులో యువరాజ్ సింగ్, రోహిత్ శర్మ సభ్యులు. యువీ తన కెరీర్ అత్యున్నత స్థితిలో ఉన్నప్పుడు రోహిత్ జట్టులోకి అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత వీరిద్దరూ చాలా మ్యాచ్‌లు కలిసి ఆడారు. ఐపీఎల్‌లో ముంబయి జట్టుకూ ప్రాతినిధ్యం వహించిన సంగతి తెలిసిందే. క్రికెట్‌కు వీడ్కోలు పలికిన యువరాజ్ సింగ్ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్‌గా ఉంటున్నాడు. మరోవైపు రోహిత్ శర్మ నాయకత్వంలో భారత్ మరోసారి పొట్టి కప్ బరిలోకి దిగనుంది. తాజాగా వీరిద్దరూ ఓ షోలో పాల్గొన్నారు. ఒకరి గురించి మరొకరు ఆసక్తికర విశేషాలు వెల్లడించారు. "నేను భారత్ తరఫున అప్పుడే జట్టులోకి వచ్చా. తొలిసారి టీమ్ బస్ ఎక్కా. దురదృష్టవశాత్తూ యువీ సీట్‌లోనే కూర్చున్నా. అదే సమస్య అయింది. ఆటగాళ్లు తమ సీట్లను అట్టిపెట్టుకుంటారని నాకు తెలియదు. అప్పుడే యువీ వచ్చాడు. కేవలం కళ్లతోనే అక్కడినుంచి కదులు అన్నట్లుగా సైగలు చేశాడు. నా వెనక ఆర్పీసింగ్ ఉన్నాడు. అది యువీ సీట్ అని నాకు వివరించాడు. ఓకే.. నేను నా పేరును మిస్ అయినట్లు ఉన్నాననుకున్నా. యువీ అందర్నీ భయపెడతాడు. అలా చేయడమంటే చాలా ఇష్టం" అని నవ్వుతూ రోహిత్ తెలిపాడు. "2007 సమయంలో రోహిత్ ఇంకా కుర్రాడే.



చాలా సరదాగా ఉండేవాడు. ముంబయిలోని బోరివలి నుంచి వచ్చేవాడు. ఇంగ్లీష్ చాలా దారుణంగా ఉండేది. ఎప్పుడూ టీజ్ చేస్తూ ఉండేవాళ్లం. చాలా అద్భుతమైన వ్యక్తి. నేను అతడి నాయకత్వంలోనే ముంబయి జట్టుకు ఆడా. ఇంత విజయవంతమైనప్పటికీ పర్సన్‌గా మాత్రం మారలేదు. అప్పటికీ.. ఇప్పటికీ అదే రోహిత్. సహచరులతోనూ చాలా ఫన్నీగా ఉంటాడు. క్రికెట్‌లో నాకు అత్యంత దగ్గరైన స్నేహితుల్లో అతడు ఒకడు. తప్పకుండా రోహిత్ చేతుల్లో ప్రపంచకప్‌ను చూస్తామనే నమ్మకం ఉంది" అని యువరాజ్ సింగ్ వ్యాఖ్యానించాడు.

# ప్రపంచకప్‌లో పాకిస్తాన్‌ను ఓడించిన రాత్రి నిద్ర లేదు.. అఫ్గాన్ క్రికెటర్ రషీద్ ఖాన్ కామెంట్స్!

గతేడాది అక్టోబర్‌లో జరిగిన ప్రపంచకప్‌లో పసికూన అఫ్గానిస్తాన్ సాధించిన సంచలన విజయాలు క్రికెట్ ప్రేమికులను నివ్వెరపరిచాయి. ఆస్ట్రేలియా మీద గెలిచినంత పని చేసి ఓడిన అఫ్గానిస్తాన్.. పాకిస్తాన్ మీద సునాయాసంగా గెలిచేసింది. ఇంగ్లండ్‌పై కూడా విజయం సాధించింది. ఇక, శ్రీలంక్, నెదర్లాండ్స్‌పై కూడా విజయాలు సాధించింది. అయితే పాకిస్తాన్ మీద సాధించిన విజయం అఫ్గాన్ క్రికెటర్లకు గొప్ప కిక్ ఇచ్చిందట. ఆ దేశ స్పిన్నర్ రషీద్ ఖాన్ తాజాగా అప్పటి విజయం గురించి మాట్లాడాడు. పాకిస్తాన్ మీద గెలిచిన తర్వాత మా ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఆ రాత్రంతా సంతోషంతో డ్యాన్స్‌లు వేస్తూనే ఉన్నా. విజయం సాధించిన తర్వాత గ్రౌండ్ నుంచి హోటల్ వరకు సెలబ్రేట్ చేసుకున్నాం. అర్ధరాత్రి దాటిన మా సంబరాలు ఆగలేదు. అప్పటికి వెన్ను నొప్పితో బాధపడుతున్న నేను కూడా విపరీతంగా డ్యాన్స్‌లు వేశా. జాగ్రత్తగా ఉండాలని మా ఫిజియో హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా నేను ఆగలేదు. నా డ్యాన్స్‌లు చూసి మా టీమ్ మొత్తం ఆశ్చర్యపోయిందని రషీద్ తెలిపాడు.ఆ మ్యాచ్‌లో అఫ్గాన్ బ్యాటర్లు ఇబ్రహీం జద్రాన్



(87), గుర్బాజ్ (65), రెహమత్ షా (77) అద్భుతంగా బ్యాటింగ్ చేసి విజయంలో కీలక పాత్ర పోషించారు. అఫ్గాన్ బౌలర్ నూర్ అహ్మద్ చెలరేగి మూడు వికెట్లు పడగొట్టాడు. రషీద్ ఖాన్ వికెట్లేమీ తియకపోయినా పొదుపుగా బౌలింగ్ చేసి పరుగులను నియంత్రించాడు. ప్రపంచకప్‌లో మెరుగైన ప్రదర్శన చేసిన అఫ్గానిస్తాన్ ఛాంపియన్స్ ట్రోఫీ-2025కి నేరుగా అర్హత సాధించింది.

# అటు ఫ్రేజర్.. ఇటు అభిషేక్

**- రాజస్తాన్‌పై 20 పరుగుల తేడాతో ఢిల్లీ గెలుపు**

న్యూఢిల్లీ: ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్-17లో ప్లే ఆఫ్స్ అవకాశాలు సజీవంగా ఉంచుకోవాలంటే తప్పక రాణించాల్సిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. అభిషేక్ పొరెల్(65), జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్(50) అర్ధసెంచరీలతో చెలరేగడంతో ఢిల్లీ జట్టు 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. ఛేదనలో రాజస్తాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 201పరుగులే చేసింది. దీంతో ఢిల్లీ జట్టు 20 పరుగుల తేడాతో గెలిచి పాయింట్ల పట్టికలో 5వ స్థానానికి ఎగబాకింది. ఛేదనలో భాగంగా రాజస్తాన్ ఓపెనర్లు జైస్వాల్(4), బట్లర్(19) నిరాశపరిచినా.. సంజు(86బీ 46బంతుల్లో 8ఫోర్లు, 6సిక్సర్లు) ఒంటరి పోరాటం చేసి ముఖేష్ కుమార్ బౌలింగ్‌లో వివాదాస్పద క్యాచ్‌కు ఔటయ్యాడు. రియాన్ పరాగ్(27), దూబే(25), బట్లర్(19) ఫర్వాలేదనిపించినా.. లోయర్ ఆర్డర్ బ్యాటర్లు నిరాశపరిచారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కుల్దీప్‌కు దక్కింది. ఢిల్లీ బౌలర్లు ఖలీల్ అహ్మద్, ముఖేశ్‌కుమార్, కుల్దీప్ యాదవ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. అంతకుముందు తొలి వికెట్‌కు ఫ్రేసర్, అభిషేక్ 4.1ఓవర్లలో 60పరుగులు చేసి గట్టి పునాది వేశారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీకి శుభారంభం దక్కింది.



ఆసీస్ యువ ఓపెనర్ జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్(50బీ 20బంతుల్లో 7ఫోర్లు, 3సిక్సర్లు) క్రీజ్‌లో ఉన్నంత సేపు విధ్వంసం సృష్టించాడు. బౌల్ట్ వేసిన తొలి ఓవర్లో ఒకటే ఫోర్ కొట్టినా.. ఆ తర్వాత సందీప్ శర్మ, అవేశ్ ఖాన్‌లను ఉతికేశాడు. ఆవేశ్ వేసిన నాలుగో ఓవర్లో రెచ్చిపోయిన మెక్‌గుర్క్ వరుసగా.. 4, 4, 4, 6, 4, 6 బాది అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఫ్రెజర్ కేవలం 20 బంతుల్లోనే అర్ధసెంచరీని కొట్టాడు. దీంతో ఈ సీజన్‌లో మరోదఫా ఫ్రెజర్ 20బంతుల్లోనే అర్ధసెంచరీని నమోదు చేశాడు.

# జీరోకే ఏడుగురు ఔట్.. 12 పరుగులకే టీం ఆలౌట్.. టీ20 క్రికెట్‌లో మరో చెత్త రికార్డ్..

అనేది క్రికెట్‌లోనే అతి చిన్న ఫార్మాట్. దీనిలో భారీ రికార్డులకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నాయి. జట్టు చాలా పేలవంగా ప్రదర్శించినా.. దాని పేరు రికార్డ్ పుస్తకాలలో నమోదవుతోంది. జపాన్, మంగోలియా మధ్య జరిగిన మ్యాచ్‌లో మంగోలియన్ జట్టు మొత్తం 12 పరుగులకే కుప్పకూలినప్పుడు ఇలాంటిదే కనిపించింది. మంగోలియా జట్టు జపాన్ పర్యటనలో ఉంది. రెండు జట్ల మధ్య జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో టీ20 క్రికెట్ చరిత్రలో రెండో అత్యల్ప స్కోర్‌గా రికార్డు సృష్టించింది. తొలుత బ్యాటింగ్ చేసిన జపాన్ 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 217 పరుగులు చేసింది. అయితే, ప్రతిస్పందనగా మంగోలియా జట్టు మొత్తం 12 పరుగులకే కుప్పకూలింది.

**ఏడుగురు బ్యాట్స్‌మెన్స్ ఖాతా తెరవకుండానే ఔట్..**

మంగోలియా నుంచి ఇద్దరు ఓపెనర్లు అంటే మోహన్ వివేకానందన్, నమ్సరాయ్ 0, 2 వద్ద ఉన్నారు. దీని తర్వాత బ్యాట్స్‌మెన్‌లు క్రీజులోకి వచ్చి తిరిగి పెవిలియన్‌కు చేరుకున్నారు. ఈ మ్యాచ్ చూస్తుంటే క్రికెట్‌ని హేళన చేస్తున్నట్టు అనిపించింది. జట్టులోని ఏడుగురు బ్యాట్స్‌మెన్స్ ఖాతా తెరవకుండానే ఔటయ్యారు. అంటే, ఒక్క పరుగు చేసిన తర్వాత కూడా ఈ బ్యాట్స్‌మెన్‌లకు చెమటలు పట్టాయి. జట్టు తరపున అత్యధికంగా 4 పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్ పేరు తుమ్ సుమ్య. మంగోలియా పేలవ బ్యాటింగ్ ఫలితంగా ఆ జట్టు 8.2 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసినా 1.44 రన్ రేట్‌తో ఆ జట్టు కేవలం 12 పరుగులకే ఆలౌట్ అయింది.



జపాన్‌కు చెందిన ఒక ఆటగాడు కజుమా కైటో స్టాఫోర్డ్ ఒంటరిగా సగం జట్టును అవుట్ చేశాడు. ఈ బౌలర్ 3.2 ఓవర్లలో 7 పరుగులు ఇచ్చి మొత్తం 5 వికెట్లు తీశాడు. దీంతో పాటు అబ్దుల్ సమద్ 2 వికెట్లు, బెంజమిన్ 1 వికెట్, మకోటో 2 వికెట్లు తీశారు.

జపాన్ ఇన్నింగ్స్ గురించి మాట్లాడితే.. జట్టు ఓపెనింగ్ చాలా ప్రత్యేకమైనది కాదు. అయితే, సబౌరిష్ రవిచంద్రన్ జట్టు తరపున గరిష్టంగా 69 పరుగులు చేశాడు. ఈ బ్యాట్స్‌మెన్ 39 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో మొత్తం 69 పరుగులు చేశాడు. దీంతో పాటు కెప్టెన్ కెండల్ కడోవాకి ఫ్లెమింగ్ 32 పరుగులు, ఇబ్రహీం తకహాషి 31 పరుగులు చేశారు. మంగోలియా తరపున జోజావ్‌ఖ్లాన్ షురంట్‌సెట్సెగ్ గరిష్టంగా మూడు వికెట్లు పడగొట్టాడు.

# ఇంపాక్ట్ అవసరమా! వద్దంటున్న మాజీలు.. వచ్చే సీజన్‌లో ఉంటుందా?

క్రికెట్ ఆట ఆడేది పదకొండు మందే.. కానీ ఒక ఆటగాడిని జట్టులోకి అదనంగా చేర్చుకుని బౌలింగ్, బ్యాటింగ్‌లోనూ ఉపయోగించుకోవడమే ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధన .గతేడాది ఐపీఎల్‌లో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ రూల్.. ఈ సీజన్లో చర్చనీయాంశంగా మారింది. ఈ నిబంధన అసలైన క్రికెట్ స్ఫూర్తిని దెబ్బతీస్తోందని.. దీనివల్ల ఆటగాళ్లకు అన్యాయం జరుగుతోందనే విమర్శలు వస్తున్నాయి. 12 మంది ఆటగాళ్లు తుది జట్టులో ఉండటం వల్ల కొంతమంది ఆటగాళ్లకు అవకాశాలు రాకుండా పోతున్నాయని మాజీలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఐపీఎల్ 17 ఈవిషయాన్ని కళ్లకు కట్టినట్టుగా చూపెడుతోంది.

**ఆల్‌రౌండర్లకు శాపం**

మిగిలిన ఆటగాళ్లకు ఎలాఉందో కానీ, ఇంపాక్ట్ రూల్ వల్ల ఆల్‌రౌండర్లపై పెనుప్రభావం పడుతోంది. మొదట బ్యాటింగ్ చేసిన జట్టు ఆల్‌రౌండర్‌ని ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దించుతోంది. దీంతో అతడికి బౌలింగ్ చేసే అవకాశం ఉండట్లేదు. శివమ్ దూబె , వాషింగ్టన్ సుందర్ ఇందుకు ఉదాహరణ. దీనివల్ల భారత జట్టు ఎంపికపై కూడా ప్రభావం పడుతోంది. నిజానికి టీ20 ప్రపంచకప్‌లో శివమ్ దూబెకు అవకాశం వచ్చేదే కాదు. కానీ మిడిల్ ఓవర్లలో చెన్నై తరఫున అదరగొట్టాడన్న ఏకైక కారణంతో ఆల్‌రౌండర్ కోటాలో చోటు దక్కించుకున్నాడు. అయితే ఐపీఎల్-17లో అతడు బౌలింగ్‌లో సత్తా చాటిందే లేదు. దీనివల్ల రింకు సింగ్ లాంటి ఫామ్‌లో ఉన్న ఆటగాడికి అన్యాయం జరిగింది. మిడిల్ ఓవర్లలో మెరుపులు మెరిపించే అవకాశం దూబెకు ఇవ్వడంతో రింకు రిజర్వ్ ఆటగాడిగానే మిగిలిపోయాడు. ఇంపాక్ట్ ప్లేయర్ పేరుతో అదనపు బ్యాటర్‌ని తీసుకోవడం వల్ల ఈ ఐపీఎల్‌లో రింకును కోల్‌కతా జట్టు ఫినిషర్‌గా ఉపయోగించుకుంది. కానీ వెంకటేశ్ అయ్యర్, అంగ్‌క్రిష్ రఘువంశీ లాంటి హిట్టర్లు ఉండడంతో చాలా మ్యాచ్‌ల్లో వాళ్లే ఆటను ఫినిష్ చేశారు. దీంతో ఎక్కడో బ్యాటింగ్ ఆర్డర్‌లో మూలన ఉన్న రింకు పెద్దగా అవకాశాలు దక్కించుకోలేకపోయాడు. కొన్ని బంతులు మాత్రమే ఆడే అవకాశం వచ్చింది. ఆ కొద్దిపాటి సమయంలో అతడు నిరూపించుకోవడానికి ఏమీ లేకపోయింది. ఇది కూడా రింకు టీ20 ప్రపంచకప్‌కు ఎంపిక



కాకపోవడానికి ఓ కారణంగా కనిపిస్తోంది.

**బౌలర్లకు కష్టకాలం**

ఇంపాక్ట్ రూల్ ఆల్‌రౌండర్లపై ప్రభావం చూపించడమే కాదు బౌలర్ల కష్టాలను మరింత పెంచింది. ఇప్పటికే చిన్న మైదానాల్లో పవర్ హిట్టింగ్ వల్ల భారీ స్కోర్లు నమోదవుతున్నాయి. ఈ ఐపీఎల్ సీజన్లో 200 పరుగులు చాలాసార్లు స్కోరు అయ్యాయి. బ్యాటర్లు ధనాధన్ షాట్లతో చెలరేగుతున్నారు. అలాంటి పరిస్థితుల్లో బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్‌పై అదనపు బ్యాటర్ ఉంటే బౌలింగ్ చేసే జట్టుకి మరింత ఇబ్బందికరం. ఒక బ్యాటర్ విఫలమైనా లోతైన బ్యాటింగ్ లైనప్ కారణంగా మిగిలిన బ్యాటర్లు బౌలర్ల పని పడుతున్నారు. స్టేడియాల సైజు సరిపోవట్లేదన్న అశ్విన్ మాటలను బట్టే బౌలర్లకు ఎంత కష్టంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. నిజానికి బౌలర్ కన్నా బ్యాటర్‌గానే ఇంపాక్ట్ ప్లేయర్లు ఉపయోగపడుతున్నారు. లోతైన బ్యాటింగ్ లైనప్ ఉండడం వల్ల ముందుగా వచ్చే బ్యాటర్లు స్వేచ్ఛగా ఆడుతున్నారు. అందుకే భారత కెప్టెన్ రోహిత్ శర్మ సైతం ఇంపాక్ట్ నిబంధన తనకు నచ్చలేదనే చెప్పేశాడు. అతడొక్కడే కాదు చాలామంది మాజీ ఆటగాళ్లు ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు. క్రికెట్ అంటే 11 మంది ఆడే ఆట అని అదనంగా మరో ఆటగాడిని చేర్చితే దానికి విలువ ఉండదంటున్నారు. మరి ఇలాంటి విమర్శల నేపథ్యంలో వచ్చే ఏడాది ఐపీఎల్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ ఉంటాడో, లేదో చూడాలి.

# క్రికెట్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్..

హైదరాబాద్: ఉచితంగా చూసే క్రికెట్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2024 జూన్ 1 నుంచి జరగనున్న సంగతి తెలిసిందే. వెస్టిండీస్, అమెరికా వేదికగా జరగబోయే టీ20 మ్యాచ్‌లకు ఫ్రీ గా చూసే అవకాశం అభిమానులకి కలిగింది. వరల్డ్‌కప్ మ్యాచ్‌లను డిస్నీ హాట్‌స్టార్‌లో ఫ్రీగా చూడొచ్చు. ఈ మేరకు ఫ్యాన్స్ తమ మొబైల్స్‌లో ఎలాంటి సబ్‌స్క్రిప్షన్ లేకుండా ఈ మెగా టోర్నీని వీక్షించొచ్చని డిస్నీబుధవారం (మే 7) వెల్లడించింది. ఎక్కువ మందికి క్రికెట్ వినోదాన్ని పంచాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. ఐపీఎల్ మ్యాచ్‌లతో జియో సినిమా సూపర్ వ్యూయర్‌షిప్ సాధించడంతో ఇప్పుడు డిస్నీ కూడా డిజిటల్? ఫ్లాట్‌ఫామ్ వైపు అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ఐసీసీ టోర్నీలకు సంబంధించిన టీవీ రైట్స్ మొత్తం డిస్నీ హాట్‌స్టార్ చేతుల్లో ఉండటంతో ఫ్రీ లైవ్‌కు గేట్లు తెరిచింది. 2023 లో భారత్ వేదికగా జరిగిన వరల్డ్ కప్ తో పాటు,



ఆసియా కప్ టోర్నీలను హాట్‌స్టార్ ఫ్రీ గా చూసే అవకాశం కల్పించింది. అయితే టీవీ, ఇతర వాటిలో చూసే వాటికి మాత్రం ఆయా రేట్లు వర్తించనున్నాయి.

# ఏందిరా భయ్ ఇది.. సెల్ఫీ కోసం వస్తే.. మెడ పట్టుకుని నెట్టేస్తావా.. బంగ్లా స్టార్ ప్లేయర్‌పై నెటిజన్ల ఫైర్..

క్రికెట్‌లో ఆటగాళ్ళు తరచుగా మైదానంలో దూకుడుగా కనిపిస్తుంటారు. ఈ క్రమంలో కొన్నిసార్లు వారి నిగ్రహాన్ని కోల్పోతుంటారు.

కానీ, బంగ్లాదేశ్ ఆల్ రౌండర్ షకీబ్ అల్ హసన్ పరిస్థితి వేరు. షకీబ్ మైదానంలోనే కాదు బయట కూడా తరచుగా కోపంగా కనిపిస్తుంటాడు. ఇప్పటి వరకు అభిమానులతో అసభ్యంగా ప్రవర్తించిన వీడియోలు చాలానే వచ్చాయి. షకీబ్ కోపం ఎంతగా ఉందంటే, చాలాసార్లు హద్దులు దాటుతుండడమే ఇందుకు నిదర్శనంగా నిలిచింది. అభిమానులతో పాటు, తోటి ఆటగాళ్లు, మ్యాచ్ అధికారులతో అతను అసభ్యంగా ప్రవర్తించిన వీడియోలు కూడా ఎప్పటికప్పుడు వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలో షకీబ్ మరోసారి ఓ అభిమానితో అసభ్యంగా ప్రవర్తించిన వీడియో తెగ వైరలవుతోంది. అభిమాని మెడ పట్టుకుకుని నెట్టేసి, చేయి పైకి లేపిన షకీబ్.. తాజాగా ఓ అభిమానిపై షకీబ్ కోపం ప్రదర్శించిన వీడియో ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. అభిమాని అతనితో సెల్ఫీ దిగాలని పట్టుబట్టడంతో షకీబ్‌కి కోపం వచ్చింది. షకీబ్ ఆ అభిమానిని పదే పదే వద్దని వారించాడు. కానీ, అభిమాని అంగీకరించకపోవడంతో ఆగ్రహంతో షకీబ్ అభిమాని మెడ పట్టుకున్నాడు. ఆ తర్వాత షకీబ్ ఫ్యాన్‌ని తోసేసి ఆ తర్వాత చెంపదెబ్బ కొట్టేందుకు చేయి పైకెత్తాడు. అమెరికాను ఢీ కొట్టేందుకు సిద్ధమైన బంగ్లాదేశ్.. 2024 టీ20 ప్రపంచకప్ కోసం బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు పూర్తి సన్నాహాలు చేస్తోంది. వచ్చే నెల నుంచి వెస్టిండీస్, అమెరికాలో టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. ఇటువంటి పరిస్థితిలో, బోర్డు



15 మంది సభ్యుల బృందాన్ని ప్రకటించింది. దీంతో ఢాకాలో జరిగిన ప్రపంచ కప్ ప్రాక్టీస్ గురించి షకీబ్ మాట్లాడుతూ, గత ప్రపంచ కప్‌లో మేం మా పరిస్థితిని సమీక్షించుకుని, ఓ బెంచ్‌మార్క్ పెట్టుకుని ఈ ప్రపంచకప్‌లో దాన్ని ముందుకు తీసుకెళ్తాం. తొలి రౌండ్‌లో మూడు మ్యాచ్‌లు గెలవాలనుకుంటున్నాం. మా ప్రాక్టీస్ చాలా బాగుందని తెలిపాడు. T20 ప్రపంచ కప్ 2024కి బయలుదేరే ముందు బంగ్లాదేశ్ జట్టు 3-మ్యాచ్‌ల T20 సిరీస్‌ను ఆడనుంది. దీంతో పరిస్థితులను అర్థం చేసుకోవడంలో జట్టుకు మేలు జరుగుతుందని షకీబ్ అన్నాడు. అమెరికాతో ఆడితే వారి పరిస్థితి తెలుసుకునే అవకాశం ఉంటుందని షకీబ్ అన్నాడు. ఎందుకంటే ఇప్పటి వరకు మా జట్టు నుంచి ఎవరూ అమెరికాలో ఆడలేదని అన్నాడు.

# ధోనీ రికార్డును బద్దలు కొట్టిన శాంసన్.. ఐపీఎల్ హిస్టరీలో ఎంతమంది ఉన్నారంటే?

ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో కేవలం 10 మంది బ్యాట్స్‌మెన్స్ మాత్రమే 200o సిక్సర్లు కొట్టారు. ఈ జాబితాలో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ 9వ స్థానానికి చేరుకున్నాడు. దీంతో పాటు ధోనీ పేరిట ఉన్న ప్రత్యేక రికార్డును కూడా మహేంద్ర సింగ్ బద్దలు కొట్టాడు. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరుగుతున్న ఐపీఎల్ 56వ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు కెప్టెన్ సంజూ శాంసన్ అద్భుత బ్యాటింగ్‌ను ప్రదర్శించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ నిర్దేశించిన 222 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రాజస్థాన్ రాయల్స్ తరపున శాంసన్ హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో మూడో స్థానంలో వచ్చిన శాంసన్ 46 బంతుల్లో 6 భారీ సిక్సర్లు, 8 ఫోర్లతో 86 పరుగులు చేశాడు. ఈ 6 సిక్సర్లతో మహేంద్ర సింగ్ ధోనీ పేరిట ఉన్న గొప్ప రికార్డును శాంసన్ బద్దలు కొట్టాడు. ఐపీఎల్ చరిత్రలో అతి తక్కువ ఇన్నింగ్స్‌లో 200 సిక్సర్లు బాదిన భారత బ్యాట్స్‌మెన్‌గా మహేంద్ర సింగ్ ధోనీ రికార్డు సృష్టించాడు. కేవలం 165 ఇన్నింగ్స్‌ల్లోనే ధోనీ ఈ ఘనత సాధించాడు. ఇప్పుడు ఈ రికార్డును సంజూ శాంసన్ చెరిపేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 6 సిక్సర్లతో సంజూ శాంసన్ కేవలం 159 ఇన్నింగ్స్‌ల్లో 200 సిక్సర్లు పూర్తి చేశాడు. దీంతో ఐపీఎల్ చరిత్రలోనే అతి తక్కువ ఇన్నింగ్స్‌లో రెండు వందల సిక్సర్లు బాదిన భారత బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. సంజూ శాంసన్ అర్ధ సెంచరీతో చెలరేగినప్పటికీ, రాజస్థాన్ రాయల్స్ ఈ మ్యాచ్‌లో విజయం సాధించలేదు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**